@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సోమవారం 21 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు,
నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

## తేజస్‌లో ప్రయాణించిన భారత్..
# జపాన్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్‌లు

- ఆకట్టుకున్న ఇరుదేశాల సైనిక విన్యాసాలు
- జోధ్‌పూర్‌లో భారత్- జపాన్ సైనిక విన్యాసాలు
- ఈ విన్యాసాలలో భారత్ తరపున పాల్గొన్న తేజస్, సుకోయ్-30ఎంకేఐ, రఫేల్.. జపాన్ నుంచి పాల్గొన్న ఎఫ్-2ఏ ఫైటర్ జెట్

2



# విద్యాశాఖలో రాజకీయాలకు చోటులేదు




- 'నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్' అమలు: మంత్రి లోకేశ్
- విలువల విద్యపై విద్యార్థులకు దిశానిర్దేశం
- సాంకేతికతకు భారతీయ విలువలు తోడైతే, ప్రపంచ విజేతలుగా ఎదగొచ్చు
- పిల్లల్లో చిన్నప్పటి నుంచే పెద్దలను, మహిళలను గౌరవించడం నేర్పేలా, ఓటములను సమానంగా స్వీకరించడం నేర్పించాలి
- ఈ ఏడాది లక్షా పది వేల మంది విద్యార్థులు ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు
- ఇంటర్‌లోనూ పది వేల అడ్మిషన్లు పెరిగాయి
- యూనిఫాం, పుస్తకాలు, బ్యాగులు, బెల్టులు, షూస్‌లో రాజకీయ పార్టీ రంగులు లేకుండా చర్యలు తీసుకున్నాం



## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన బీజేపీ, ఆర్ఎస్ఎస్

- విద్యార్థులకు అండగా రాహుల్: కాంగ్రెస్
- విద్యార్థులను అణచివేస్తున్న వ్యవస్థ వెనుక ఉన్నది బీజేపీ ఆర్ఎస్ఎస్ వాళ్లేనని కాంగ్రెస్ ఆరోపణ
- విద్యా వ్యవస్థను గుల్లగా మార్చి, అవినీతిమయం చేశారని విమర్శ

2



## ఓటర్ల తొలగింపు వెనుక అమిత్ షా ఉన్నారు

ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

## అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ
# రెండూ ముఖ్యమే



- గ్రే గ్రోత్ నుంచి గ్రీన్ గ్రోత్ వైపు పయనం
- ఇప్పుడు మరో చక్కటి నగరాన్ని నిర్మించే అవకాశం దేవుడు నాకు ఇచ్చాడు: బెంగళూరులో చంద్రబాబు
- బెంగళూరులో 'ది ఎర్త్ సెంటర్' ప్రారంభోత్సవం
- కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో కలిసి పాల్గొన్న సీఎం చంద్రబాబు
- గ్రే గ్రోత్ నుంచి గ్రీన్ గ్రోత్ వైపు వెళ్లాలని పిలుపు
- పర్యావరణ హిత నగరంగా అమరావతి నిర్మాణం చేపడతామని వెల్లడి

**బెంగళూరు**

బెంగళూరులోని వైట్ ఫీల్డ్ లో ఆదివారం జరిగిన 'ది ఎర్త్ సెంటర్ - విష్టా స్పేసెస్' ప్రారంభోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో కలిసి చంద్రబాబు ఈ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా సైబరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశాను. ఇప్పుడు అమరావతి రూపంలో మరో చక్కటి నగరాన్ని నిర్మించే అవకాశం నాకు దేవుడు ఇచ్చాడు" అని అన్నారు. ప్రకృతి, సాంకేతికత, ఆధునిక మౌలిక వసతులతో అమరావతిని భవిష్యత్ తరాలకు అనువైన, పర్యావరణ హిత నగరంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచం ఇప్పుడు 'గ్రే గ్రోత్' నుంచి 'గ్రీన్ గ్రోత్' వైపు దృష్టి సారించాల్సిన తరుణం ఆసన్నమైందని చంద్రబాబు పిలుపునిచ్చారు. - మిగతా3లో


## యూపీలోని వీధుల్లో నడిచే మహిళలను వేధించే సాహసం ఎవరూ చేయరు

- వీధిలో నడిచే ఆడపిల్లను వేధించే సాహసం ఎవరైనా చేస్తారా? అలా చేస్తే మరణ శాసనం రాసుకున్నట్లే
- యూపీలో మహిళల భద్రతపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు
- తన హయాంలో మతపరమైన అశాంతి పూర్తిగా తొలగిపోయింది

2



# రూ.3,200 కోట్ల ముడుపులు ఎవరివి?



- సత్యప్రసాద్ వాంగ్మూలంపై జగన్ ఎందుకు స్పందించడంలేదు?
- గత వైసీపీ ప్రభుత్వ మద్యం విధానంపై మంత్రి పార్థసారథి తీవ్ర ఆరోపణలు
- రూ.3,200 కోట్ల మద్యం కుంభకోణంపై జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్
- కీలక అధికారి సత్యప్రసాద్ వాంగ్మూలంతో కుంభకోణం గుట్టు రట్టయిందని వెల్లడి
- డిజిటల్ చెల్లింపులు రద్దు చేసి నగదు లావాదేవీలతో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపణ
- కూటమి ప్రభుత్వంలో పారదర్శక మద్యం విధానం అమలు చేస్తున్నామని స్పష్టీకరణ

3




## మనవాళ్లు చైనాకు పట్టుబడ్డప్పుడు
## నా పనైపోయిందనుకున్నా

- యువ ఐపీఎస్ అధికారిగా ఉన్నప్పటి ఘటనను గుర్తుచేసుకున్న దోభాల్
- ఆయన పంపిన నిఘా బృందాన్ని చైనా సైన్యం అదుపులోకి తీసుకుంది
- ఈ ఘటనతో తన కెరీర్ ముగిసిపోయిందని భావించినట్లు వెల్లడి
- హెడ్ క్వార్టర్స్ ఇచ్చిన తప్పుడు మ్యాపుల వల్లే సమస్య తలెత్తిందని విచారణలో తేలింది
- ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో పాత జ్ఞాపకాలను పంచుకున్న దోభాల్

# యాక్షన్ ప్లాన్ తయారు చేయండి

- సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఎల్ నినో ప్రభావాన్ని ముందే అంచనా వేసుకున్నాం..
- ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలి
- ఎల్ నినో ప్రభావం, ప్రభుత్వ కార్యాచరణపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రైతులను ఆదుకోవడం, నిత్యావసరాల ధరల నియంత్రణే ప్రధాన లక్ష్యం
- బియ్యం, ఉల్లి, పామాయిల్, కందిపప్పు ధరలు అదుపులో ఉంచాలని ఆదేశం
- డిమాండ్‌కు తగిన పంటల సాగు, వర్షాధార వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచన
- విపత్తును ఎదుర్కొనేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం



**అమరావతి**

ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు బియ్యం, ఉల్లి, పామాయిల్, కందిపప్పు ధరలను అదుపులో పెట్టాలంటూ అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్సు లో అధికారులతో మాట్లాడు తూ హైరిస్క్ ఆర్ఎస్కే పరిధిలోని హార్టికల్చర్ పంటలను ఆదుకునేందుకు ఇచ్చే నిధులను సద్వినియో గం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచన. డిమాండ్ ఆధారిత పంటల సాగుపై ఫోకస్ పెట్టాలన్న సీఎం చంద్రబాబు. ఎల్ నినో ప్రభావాన్ని తట్టుకునేలా తాత్కాలిక, మధ్యంతర ప్రణాళి కలతో వెళ్లాలని ముఖ్యమంత్రి సూచన. ఎల్ నినో పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకున్నాం. ముందుగానే సిద్ధం చేసుకున్న యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రతి ఒక్కరూ - మిగతా3లో

# తేజస్‌లో ప్రయాణించిన భారత్, జపాన్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్‌లు

భారత్- జపాన్ ద్వైపాక్షిక వాయుసేన సంయుక్త విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. 'వీర్ గార్డియన్-2026'లో భాగంగా జోధ్‌పూర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి ఈ సంయుక్త విన్యాసాలు నిర్వహించారు. ఈ క్రమంలో భారత్‌కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌లో జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ అధిపతి జనరల్ టకెహిరో మొరిటా, భారత వైమానిక దళం చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ కలిసి ప్రయాణించారు. ఈ ప్రయాణం అనంతరం భారత్, జపాన్‌ల వైమానిక దళ చీఫ్‌లు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను ప్రస్తావించారు. కాగా, ఈ విన్యాసాల్లో ఐఏఎఫ్ తరఫున స్వదేశీ తేలికపాటి యుద్ధ విమానం తేజస్, సుకోయ్-30ఎంకేఐ, రఫేల్ వంటి అత్యాధునిక యుద్ధ విమానాలు పాల్గొనగా, జేఏఎస్‌డీఎఫ్ నుంచి ఎఫ్-2ఏ ఫైటర్ జెట్ పాల్గొంది.



### భారత్- జపాన్ రక్షణ సంబంధాలను ఐఏఎఫ్ చీఫ్ హర్షం

తొలిసారిగా జపాన్ యుద్ధ విమానాలు భారత గడ్డపై నుంచి కార్యకలాపాలు సాగించడంపై భారత వైమానిక దళం చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. భారత్-జపాన్ మధ్య రక్షణ సహకారంలో ఇదొక ప్రధాన మైలురాయి అని అభిప్రాయపడ్డారు. అలాగే ఇండో-పసిఫిక్‌లో భారత్, జపాన్‌ల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక సమన్వయాన్ని నొక్కి చెప్పారు. ఇరు దేశాల వైమానిక దళాల మధ్య బలపడుతున్న సంబంధాలను వర్ణించడానికి అమర్ ప్రీత్ సింగ్ ఒక ప్రాచీన సంస్కృత పదబంధాన్ని ఉటంకించారు. "'అపత్సు మిత్రం' అంటే ఆపదలో ఆదుకునే స్నేహితుడు అని ఒక సంస్కృత నానుడి ఉంది. భారత వైమానిక దళం, జపాన్ ఎయిర్‌ఫోర్స్ మధ్య ఉన్న సంబంధంలో ప్రతిబింబించే స్ఫూర్తి కూడా సరిగ్గా అదేనని నేను భావిస్తున్నాను. ఇది పరస్పర గౌరవం, వృత్తి పరమైన విశ్వాసం, శాంతి, స్థిరత్వం పట్ల ఉమ్మడి నిబద్ధతపై నిర్మించిన భాగస్వామ్యం. జపాన్ యుద్ధ విమానాలు తొలిసారిగా భారత గడ్డపై నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నందున ఈ విన్యాసాలు ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తాయి. భారత్, జపాన్‌లు స్వేచ్ఛాయుత, బహిరంగ, నియమ ఆధారిత ఇండో-పసిఫిక్ అనే దార్శనికతను పంచుకుంటున్నాయి. ఇరు దేశాల వాయుసేనల మధ్య బలమైన సహకారం ఆయా దేశాల ఉమ్మడి లక్ష్యానికి దోహదపడుతుంది. ఈ విన్యాసాలు ఇరు దేశ వైమానిక దళాల మధ్య ఉన్న అత్యంత ఉన్నత స్థాయి నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రతిబింబిస్తాయి. భారత్, జపాన్‌లు కలిసి విన్యాసాలు చేసినప్పుడు ఒకరి నుంచి ఒకరు నేర్చుకుంటాం. కలిసి విమానాలు నడుపుతాం, కలిసి శిక్షణ పొందుతాం. కాబట్టి ఇరుపక్షాలు బలపడతాయి. సంయుక్త విన్యాసాలు ఇరుపక్షాలకు ఒకరి కార్యకలాపాల నుంచి ఒకరు నేర్చుకోవడానికి, వారి సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఒక అవకాశాన్ని అందిస్తాయి. "

### 'తేజస్‌లో ప్రయాణాన్ని ఆయన ఆస్వాదించారని అనుకుంటున్నాను'

జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ అధిపతి జనరల్ టకెహిరో మొరిటా ఈ రోజు (ఆదివారం) తేజస్‌లో ప్రయాణించారని భారత వైమానిక దళం చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఆయన ఈ విమానయానాన్ని ఆస్వాదించారని తాను ఆశిస్తున్నానని చెప్పారు. అయితే, భారత రక్షణ విమానయాన రంగం పరిశోధన, అభివృద్ధి, ఉత్పత్తిలో వేగంగా అభివృద్ధి చెందుతోందని అభిప్రాయపడ్డారు. పెద్ద సంఖ్యలో తేజస్ విమానాలకు ఆర్డర్లు ఇచ్చినప్పటికీ, ప్రపంచ సరఫరా గొలుసు సమస్యల కారణంగా కొన్ని డెలివరీలు ప్రభావితమయ్యాయని పేర్కొన్నారు. అధునాతన మధ్య తరహా యుద్ధ విమానమైన తేజస్ ఎంకే-2 అభివృద్ధి భారతదేశ రక్షణ విమానయాన పరిశ్రమ అభివృద్ధిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్తుందన్నారు.

### మేక్ ఇన్ ఇండియాకు చిహ్నంగా తేజస్ : జపాన్ వైమానిక దళ చీఫ్

మరోవైపు, భారతీయ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం లభించినందుకు జపాన్ ఎయిర్ సెల్ఫ్-డిఫెన్స్ ఫోర్స్ చీఫ్ జనరల్ టకేహిరో మొరిటా సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, ఈ అనుభవం భారత్-జపాన్ మధ్య పెరుగుతున్న రక్షణ భాగస్వామ్యంలో ఒక కీలకమైన అంశమని పేర్కొన్నారు. తేజస్ యుద్ధ విమానాన్ని దేశ సాంకేతిక ఆవిష్కరణకు, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి చిహ్నంగా అభివర్ణించారు. విమానాన్ని నడుపుతున్నప్పుడు, దీని అభివృద్ధికి దోహదపడిన సైనిక, పారిశ్రామిక రంగాల్లోని ఎందరో వ్యక్తుల కృషిని తాను స్మరించుకున్నానని చెప్పారు. తేజస్‌లో ప్రయాణాన్ని తాను ఒక అమూల్యమైన అనుభవంగానే కాకుండా, ఎన్నో ఏళ్లుగా మన రెండు దేశాల వైమానిక దళాల మధ్య ఏర్పడిన నమ్మకం, విశ్వాసం, భాగస్వామ్యానికి ఒక శక్తివంతమైన చిహ్నంగా కూడా గుర్తుంచుకుంటానని వివరించారు.

"ఈ రోజు మీతో (ఐఏఎఫ్ చీఫ్‌నుద్దేశించి) ఉండటం నాకు దక్కిన గౌరవం. మీరు అందించిన ఆత్మీయ స్వాగతానికి, ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తేజస్‌లో ప్రయాణించే ఈ అమూల్యమైన అవకాశానికి నేను ఎంతో కృతజ్ఞుడను. స్వదేశీ రక్షణ సామర్థ్యాలతో పుట్టిన విమానంగా, తేజస్ భారతదేశ సాంకేతిక ఆవిష్కరణలకు ప్రతీకగా నిలుస్తుంది. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి ప్రతిరూపంగా ఉంటుంది. వీర్ గార్డియన్ మన రెండు దేశాల మధ్య జరుగుతున్న రెండో ద్వైపాక్షిక యుద్ధ విమాన విన్యాసం. " అని జపాన్ వైమానిక దళ చీఫ్ జనరల్ టకేహిరో మొరిటా పేర్కొన్నారు.

# యూపీలోని వీధుల్లో నడిచే మహిళను వేధించే సాహసం ఎవరూ చేయరు

ఉత్తర్‌ప్రదేశ్‌లో మహిళల భద్రతపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలోని వీధుల్లో నడిచే మహిళను వేధించే సాహసం ఎవరూ చేయరని, అలా చేయడానికి ప్రయత్నించే వ్యక్తి తన మరణ శాసనంపై తానే సంతకం చేసుకున్నట్లు అవుతుందని హెచ్చరించారు. ఆదివారం లఖ్?నవూలో జరిగిన ఉత్తరప్రదేశ్ పోలీస్ శాఖలో కొత్తగా చేరిన సిబ్బందికి నియామక పత్రాల అందజేత అధికారిక కార్యక్రమంలో ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో కఠిన విధానంతో నేరస్థుల్లో భయాన్ని కలిగించిందని చెప్పారు. యూపీ పోలీసు వ్యవస్థ దేశవ్యాప్తంగా అధ్యయనం చేయదగిన ఒక పరిపాలనా నమూనాగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు.



"ఈ రోజుల్లో, వీధిలో నడిచే ఒక ఆడపిల్లను వేధించే సాహసం ఎవరైనా చేస్తారా? ఎవరైనా అలా చేస్తే దాని పర్యవసానాలు ఏమిటో వారికి తెలుసు. ఒకవేళ ఆ పర్యవసానాలు ఏమిటో వారికి తెలియకపోతే, వారు తమ మరణ శాసనంపై తామే సంతకం చేసుకుంటున్నారని అర్థం చేసుకోవచ్చు. దీని గురించి వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎందుకంటే యూపీ పట్ల ప్రజల దృక్పథంలో వచ్చిన మార్పునకు, ఈ కొత్త ఇమేజ్‌ను రూపొందించడానికి యూపీ పోలీసులే స్వయంగా కృషి చేశారు."

తన హయాంలో మతపరమైన అశాంతి పూర్తిగా తొలగిపోయిందని సీఎం యోగి వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్‌లో అల్లర్లు అనేవి గతంలో మాటగా మారిపోయాయని అన్నారు. "యూపీలో అల్లర్లు జరగడం లేదా? అశాంతి లేదా? అని కొందరు అడుగుతుంటారు. లేదు, ఇప్పుడు అల్లర్లు జరగడం లేదు. అల్లర్లు ఎలా ఉండేవో ప్రజలు మర్చిపోకూడదనే ఉద్దేశంతో అప్పుడప్పుడు కేవలం 'మాక్ డ్రిల్స్' మాత్రమే నిర్వహిస్తుంటాం! అని వారికి చెబుతాను." ముఖ్యమంత్రి అన్నారు. "యూపీలో రోజూ అల్లర్లు చెలరేగేవి. కర్ఫ్యూలు నెలల తరబడి కొనసాగేవి. అలీగఢ్‌లో, మేరఠ్?లో అల్లర్లు జరిగాయి. ముజఫర్‌నగర్‌లో ఆరు నెలల పాటు అల్లర్లు నిర్విరామంగా కొనసాగాయి. సామాన్య పౌరులు, వ్యాపారుల సంగతి పక్కన పెట్టండి. ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, చివరకు న్యాయవ్యవస్థకు కూడా మాఫియా ఒక సవాలుగా ఉండేది! ఒకవేళ మాఫియా కాన్వాయ్ వెళుతుంటే ముందు వారిని వెళ్లనిచ్చేందుకు న్యాయాధికారుల వాహనాలను ఆపేసేవారు. ఈ రోజు, ఏ గ్యాంగ్‌స్టర్ అయినా బహిరంగ జీపులో ఆయుధాలు ప్రదర్శిస్తూ బీభత్సం సృష్టించగలడా? ఈ రోజు, పండుగలకు ముందు అశాంతిని రెచ్చగొట్టడానికి ఎవరైనా ధైర్యం చేస్తారా? ఈ రోజు ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రంలో ఎవరైనా వరుస అల్లర్లను ప్రేరేపించగలరా? ఈ మొత్తం పరివర్తనకు యూపీ పోలీసులు కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా పరిపాలనా నమూనాల గురించి చర్చ నడిచినప్పుడల్లా, యూపీ పోలీస్? మోడల్? గురించి కూడా మాట్లాడుకోవడం మీరు గమనించే ఉంటారు."

ప్రభుత్వ నియామకాల్లో వ్యవస్థాగత అవినీతికి పాల్పడ్డారని గత ప్రభుత్వాలపైనా యూపీ సీఎం యోగి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు మొత్తం పోలీసు నియామక వ్యవస్థే అపఖ్యాతి పాలైందని గుర్తుచేశారు. పరిపాలనా యంత్రాంగంపై ప్రజలకు నమ్మకాన్ని పునరుద్ధరించడానికి పారదర్శకమైన, ప్రతిభ ఆధారిత నియామక ప్రక్రియ అత్యవసరమని సీఎం యోగి స్పష్టం చేశారు. "గతంలో పరీక్షల విశ్వసనీయతపై నిరంతరం ప్రశ్నలు తలెత్తేవి. ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలు విపరీతంగా ఉండేవి. అంతేకాకుండా పరీక్ష ఒకరు రాస్తే నియామక పత్రం మరొకరు తీసుకునే దుస్థితిలో యూపీ పోలీస్ వ్యవస్థ ఉండేది! అసలు దరఖాస్తు చేసుకోని వారికి కూడా ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చేవారు. కానీ నిజమైన, అర్హులైన అభ్యర్థులకు మాత్రం నిరాశే మిగిలేది. దీనిపై సుదీర్ఘ విచారణలు జరిగినప్పటికీ, ఫలితం మాత్రం శూన్యం." అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు.

# "ఓటర్ల తొలగింపు వెనుక అమిత్ షా ఉన్నారు"

ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ మరోసారి ఆరోపణలు చేసింది. వివిధ రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు. తొలగించిన వారిలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన, అణగారిన వర్గాలకు చెందినవారే ఎక్కువగా ఉన్నారని నిరూపించేందుకు ఆధారాలు ఉన్నాయని ఆయన అన్నారు. సర్‌ను 'అమిత్ షా ప్రేరేపిత ఓటర్ల తొలగింపు' ప్రక్రియగా కాంగ్రెస్ అభివర్ణించిందని తెలిపారు. దీనిని రాజ్యాంగంపై దాడిగా పేర్కొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం 2025 జూన్‌లో బిహార్‌లో ప్రారంభించిందని జైరాం రమేశ్ తెలిపారు. అనంతరం 2025 నవంబర్‌లో తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో రెండో దశను చేపట్టిందని పేర్కొన్నారు. ఈ రెండు దశల్లో కలిపి 7.8 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్‌కు ముందు ఉన్న ఓటర్ల జాబితాతో పోలిస్తే ఇది 13 శాతం తొలగింపు రేటు అని చెప్పారు. 2026 మధ్యకాలంలో 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడో దశ ప్రారంభమైందని తెలిపారు. ప్రస్తుతం మూడో దశలో 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన గణాంకాలను పరిశీలిస్తే, మొత్తం 36.06 కోట్ల మంది ఓటర్లలో 6.18 కోట్ల మంది పేర్లు తొలగించారని జైరాం రమేశ్ పేర్కొన్నారు. దీని ప్రకారం తొలగింపు రేటు 17 శాతానికి పైగా ఉందన్నారు. మరో 5.43 కోట్ల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసి, ఓటర్ల జాబితాలో తమ పేర్లు కొనసాగించేందుకు అదనపు పత్రాలు సమర్పించాలని కోరుతున్నారని తెలిపారు.

### మరో 15 శాతం మంది పేర్లకు ముప్పు

పత్రాలు సమర్పించాల్సిందిగా నోటీసులు అందుకున్న 5.43 కోట్ల మంది పేర్లు కూడా తొలగించే అవకాశం ఉందని జైరాం రమేశ్ అన్నారు. దీంతో మొత్తం 32 శాతం మంది ఓటర్లు, అంటే దాదాపు ప్రతి ముగ్గురిలో ఒకరు, ఇప్పటికే పేర్లు తొలగించిన లేదా తొలగింపు ముప్పును ఎదుర్కొంటున్న పరిస్థితిలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో పేర్లను తొలగించిన తర్వాత కూడా ఇంకా ధ్రువీకరణ అవసరమైన ఓటర్లు ఇంత పెద్ద సంఖ్యలో ఎలా ఉన్నారని జైరాం రమేశ్ ప్రశ్నించారు. ఈ గణాంకాలు సర్? ప్రక్రియలో నిర్మాణాత్మక లోపాలు ఉన్నాయనే విషయాన్ని చూపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఇవన్నీ కాంగ్రెస్ చేసిన ఆరోపణలేనని, ఎన్నికల సంఘం అధికారిక గణాంకాలతో వాటిని వేరు చేసి చూడాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం ప్రకారం మూడో దశలో 36.73 కోట్ల మంది ఓటర్లను ఇంటింటికీ వెళ్లి ధ్రువీకరించే ప్రక్రియ చేపట్టారు.

### రాష్ట్రాల వారీగా కాంగ్రెస్ ప్రస్తావించిన గణాంకాలు

సర్?లో భాగంగా పలు రాష్ట్రాల్లో పేర్ల తొలగింపు, తొలగింపు ముప్పు అధికంగా ఉందని కాంగ్రెస్ పేర్కొంది. జైరాం రమేశ్ వెల్లడించిన గణాంకాల ప్రకారం, దిల్లీలో 53.73 శాతం, చండీగఢ్‌లో 52.58 శాతం, ఝార్ఖండ్‌లో 39.57 శాతం, ఉత్తరాఖండ్‌లో 35.71 శాతం, మేఘాలయలో 35.36 శాతం, మహారాష్ట్రలో 33.88 శాతం, తెలంగాణలో 48.90 శాతం, కర్ణాటకలో 27.6 శాతం, హరియాణాలో 37.5 శాతం, ఒడిశాలో 23.67 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 21.17 శాతం, పంజాబ్‌లో 15.23 శాతం ఉన్నాయని తెలిపారు.

కర్ణాటక, తెలంగాణ, ఝార్ఖండ్‌లో తొలగింపు ముప్పును ఎదుర్కొంటున్న ఓటర్ల జాబితాలను బహిరంగంగా అందుబాటులో ఉంచారని జైరాం రమేశ్ తెలిపారు. దీనివల్ల ఓటర్లు తమ పేర్లు ఆ జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకునే అవకాశం ఉందన్నారు. దిల్లీ ఈ జాబితాను సెప్టెంబర్ 19న ప్రజల ఒత్తిడి మేరకు మాత్రమే బహిరంగంగా అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆయన ఆరోపించారు.

## మనవాళ్లు చైనాకు పట్టుబడ్డప్పుడు నా పనైపోయిందనుకున్నా



జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తన ఉద్యోగ జీవితం తొలినాళ్లలో ఎదురైన ఓ క్లిష్టమైన సంఘటనను గుర్తుచేసుకున్నారు. చైనా సైన్యం తన బృందాన్ని అదుపులోకి తీసుకున్నప్పుడు, ఇక తన పనైపోయిందన్న ఆందోళనకు గురయ్యానని ఆయన వెల్లడించారు. ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, ఈ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. సిక్కిం భారత్‌లో విలీనమవుతున్న సమయంలో తాను యువ ఐపీఎస్ అధికారిగా అక్కడ ఇంటెలిజెన్స్ బాధ్యతలు చూసేవాడినని దోవల్ తెలిపారు. సరిహద్దుల్లో చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) కదలికలపై నిఘా పెట్టడం తన విధుల్లో భాగమని చెప్పారు. ఆ క్రమంలో, సరిహద్దు ప్రాంతంలో నిఘా కోసం ఒక బృందాన్ని పంపానని, వారు సుమారు 8 రోజుల్లో తిరిగి రావాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే, రోజులు గడుస్తున్నా వారి నుంచి ఎలాంటి సమాచారం రాలేదని దోవల్ వివరించారు. "5 రోజులు, 10 రోజులు, 15 రోజులు గడిచినా వారి ఆచూకీ తెలియలేదు. హిమపాతం వంటి ప్రమాదాలు జరిగినట్లు కూడా ఎక్కడా సమాచారం లేదు. దీంతో వృత్తిపరంగా, మానవతా దృక్పథంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాను" అని అన్నారు. కొన్ని రోజుల తర్వాత హెడ్ క్వార్టర్స్ నుంచి ఫోన్ వచ్చిందని, తాను పంపిన బృందం చైనా కస్టడీలో ఉందని ఉన్నతాధికారి చెప్పినప్పుడు మరింత ఆందోళన చెందానని తెలిపారు. చర్చల అనంతరం చైనా ఆ బృందాన్ని తిరిగి భారత్‌కు అప్పగించిందని దోవల్ చెప్పారు. "కానీ, వారు తిరిగి వచ్చినప్పుడు మానసికంగా, శారీరకంగా పూర్తిగా కుంగిపోయి ఉన్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారణ ప్రారంభం కావడంతో, చిన్న వయసులోనే తన కెరీర్ ముగిసిపోయిందని, మరో కొత్త ఉద్యోగం చూసుకోవాలని భావించినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. అయితే, విచారణలో అసలు వాస్తవం బయటపడింది. తన బృందానికి హెడ్ క్వార్టర్స్ నుంచి అందించిన మ్యాపులు, స్కెచ్‌లలో లోపాలు ఉన్నాయని, ఆ తప్పిదం కారణంగానే వారు దారి తప్పి చైనా భూభాగంలోకి వెళ్లారని తేలింది. దీంతో ఈ ఘటనలో తన తప్పేమీ లేదని నిరూపితమైనట్లు దోవల్ తన పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.

## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన బీజేపీ, ఆర్ఎస్ఎస్



బీజేపీ- ఆర్ఎస్ఎస్ దేశంలోని విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి, అవినీతిమయం చేశాయని కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఆరోపించింది. అయితే, వ్యవస్థలోని లోపాలపై జవాబుదారీతనం కోసం పరితపిస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ అండగా నిలుస్తున్నారని స్పష్టం చేసింది. మధ్యప్రదేశ్‌లో బీజేపీకి కంచుకోట అయిన ఇండోర్‌లో శనివారం రాహుల్ గాంధీ నిర్వహించిన ఐదో విడత 'ఛాత్రోన్ కీ గూంజ్' సదస్సుపై కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్? ఎక్స్? వేదికగా స్పందించారు. విద్యార్థులను అణచివేస్తున్న ప్రస్తుత వ్యవస్థ వెనుక ఉన్నది బీజేపీ ఆర్ఎస్ఎస్ వాళ్లేనని ఆరోపించారు.

"విద్య, ఆర్థిక వ్యవస్థ, రాజకీయం ఇలా దేశంలోని ప్రతి రాజ్యాంగ సంస్థపై వారి నియంత్రణ ఉంది. వారు విద్యా వ్యవస్థను గుల్లగా మార్చి, అవినీతిమయం చేశారు. విద్యార్థులను అణచివేస్తున్న ఈ వ్యవస్థ రహస్యాన్ని రాహుల్ గాంధీ శనివారం జరిగిన కార్యక్రమంలో బయటపెట్టారు. విద్యార్థులు ప్రశ్నలు అడుగుతారని, జవాబుదారీతనం కోరతారని ఆ వ్యవస్థ భయపడుతోంది. కానీ, ఇప్పుడు రాహుల్ గాంధీ వారికి అండగా నిలబడడంతో విద్యార్థుల్లో భయం తొలగిపోయింది. ప్రస్తుతం వారి గొంతు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది."

### రాహుల్ గాంధీ ఏమన్నారంటే?

దేశం నుంచి ద్వేషాన్ని తరిమిగొట్టగలిగేది అంధ భక్తులు కాదని, ఆ పని కేవలం విద్యార్థులవల్లే అవుతుందని రాహుల్? గాంధీ స్పష్టం చేశారు. ఛాత్రోం కీ గూంజ్? ఐదో కార్యక్రమంలో భాగంగా మధ్యప్రదేశ్?లోని ఇందౌర్?లో శనివారం విద్యార్థులతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీలకు మద్దతుగా నిలుస్తున్న వారిని అంధ భక్తులుగా ఆయన అభివర్ణించారు. యావద్దేశం వ్యవస్థ గుప్పిట్లో ఉందని, విద్యార్థులు ప్రశ్నించడాన్ని అది కోరుకోవట్లేదని రాహుల్ వ్యాఖ్యానించారు. ఏ దేశానికైనా యువతే భవితవ్యమని, వారు లేకుండా దేశాలేవీ బలపడలేవని స్పష్టం చేశారు. దేశంలో 10 లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, లక్ష పాఠశాలలు మూతపడ్డాయని దుయ్యబట్టారు. యూపీఏ సర్కారు ఉన్నప్పుడు విద్య కోసం 4.6% బడ్జెట్‌ను కేటాయిస్తే, ప్రస్తుత ప్రభుత్వం 2.6 శాతం కేటాయించిందని ధ్వజమెత్తారు. అలాగే, సోషల్ మీడియా సహా అన్నింటినీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ నియంత్రిస్తున్నారని, నిఘా కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎంపీపీఎస్సీలో అక్రమాలను ప్రశ్నిస్తే తమపై కేసు నమోదు చేసి జైలుకు పంపారని దేవాస్‌కు చెందిన ఓ విద్యార్థి తెలిపారు. మధ్యప్రదేశ్‌లో నియామక పరీక్షలకు సంబంధించిన 13 శాతం కోటాను నిలిపివేసిన అంశాన్ని పలువురు విద్యార్థులు రాహుల్?తో పంచుకున్నారు. దేశ రాజకీయ, సంస్థాగత, ఆర్థిక అంశాలపై ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, ఆర్ఎస్ఎస్ చీఫ్? మోహన్ భాగవత్, పారిశ్రామికవేత్తలు గౌతమ్ అదానీ, ముకేశ్ అంబానీలు నియంత్రణను కలిగి ఉన్నారని ఆరోపించారు.

### మోదీపై చేసిన విమర్శలను ఖండించిన బీజేపీ

ఇదిలా ఉండగా, ఛాత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్? చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. కాంగ్రెస్? క్షమించరాని నీచ స్థాయికి దిగజారిందని బీజేపీ అధికార ప్రతినిధి యాసర్? జిలానీ ఆదివారం ఆరోపించారు. గతంలో నిర్వహించిన ఒక ర్యాలీలో మోదీ తల్లి పట్ల, మాతృత్వం పట్ల గౌరవాన్ని అపహాస్యం చేశారని మండిపడ్డారు. అలాగే ఇందౌర్? జరిగిన వ్యాఖ్యలు అనుచితమైనవని, దాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించరని వ్యాఖ్యానించారు. అయితే, ఈ ఆరోపణలను కాంగ్రెస్? తీవ్రంగా ఖండించింది. ఛాత్రోం కీ గూంజ్? కార్యక్రమంలో మోదీ తల్లి గురించి ఎవరూ తప్పుగా మాట్లాడలేదని కాంగ్రెస్? నాయకుడు రాకేశ్? సిన్హా తెలిపారు. ఆమె అందరికి తల్లి వంటివారని పేర్కొన్నారు.

# యాక్షన్ ప్లాన్ తయారు చేయండి

-మొదటిపేజీ తరువాయి

పని చేయాలి. ఎల్ నినో ప్రభావం కేవలం రైతుల మీదే కాదు... అన్ని వ్యవస్థలపై పడుతుంది. ఎల్ నినో బారి నుంచి రైతులను కాపాడే ప్రయత్నం చేస్తూనే... ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలి. డిమాండ్ కు అనుగుణంగా వివిధ పంటలు సాగు చేయాలి. పంటల బీమా చేయించాం... పంట నష్టం సంభవిస్తే.. బీమా మొత్తం రైతులకు దక్కేలా చేయాలి. బియ్యం, ఉల్లి, పామాయిల్, కందిపప్పు వంటి నిత్యావసరాల ధరలను కంట్రోల్ చేయాలి. గోడౌన్లలో బియ్యం నిల్వలు ఎంత మేరకు ఉన్నాయో పరిశీలించాలి.

బియ్యం ధరలను అదుపులో ఉంచేందుకు బియ్యం నిల్వలను మార్కెట్లులోకి వదిలేలా చర్యలు తీసుకోవాలి.

ప్రస్తుతం ఉల్లి ధరలను కంట్రోల్ చేసేందుకు వివిధ ప్రాంతాల నుంచి ఉల్లిని కొనుగోలు చేస్తున్నాం.

రానున్న కాలంలో ఉల్లికి ఉన్న డిమాండ్ కు అనుగుణంగా ఉల్లి సాగును ప్రోత్సహించాలి. ఇక పామాయిల్, కందిపప్పు ధరలను అదుపులో పెట్టేలా ఇప్పటికే తీసుకున్న నిర్ణయాలను త్వరితగతిన అమలు చేయాలి. కిచెన్ గార్డెన్లను ప్రోత్సహించండి... స్వయం సహాయక బృందాల ద్వారా కిచెన్ గార్డెన్ల ద్వారా కూరగాయలు పండించేలా చూడాలి. కిచెన్ గార్డెన్లను ప్రోత్సహించి... వ్యవస్థీకృతం చేయగలిగితే కూరగాయల ధరలు అదుపులో ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం కొన్ని పంటలకు కనీస మద్దతు ధర అందిస్తుంది... దీనిపై కేంద్రంతో సమన్వయం చేసుకోండి. విపత్తులు సంభవించినప్పుడు ఆ ప్రభావం ప్రజలపై పడకుండా చూడటం ప్రభుత్వాల బాధ్యత. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు, వినియోగదారులు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదు. ఎల్ నినో విపత్తును సవాలుగా స్వీకరించాలి.



ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం, రైతు, సాగు నీటి సంఘాలు సమన్వయంతో పని చేయాలి. కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి.. ఇలా పడుతున్న వర్షాలను సద్వినియోగం చేసుకోవాలి. వర్షాధార పంటలు, ప్రకృతి వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

కొన్ని ప్రాంతాల్లో ఉద్యాన పంటలపై హై రిస్క్ ఉంది... ఈ ఉద్యాన పంటలను కాపాడేందుకు రూ.190 కోట్లు కేటాయించాం.. ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి ఒక్కరికీ తాగునీటిని అందించాలి. పశువులకు నీటిని అందించడంతోపాటు.. పశుగ్రాసం అందేలా చూడాలి. డిమాండ్ కు అనుగుణంగా పంటలను సాగు చేయడం.. పశుగ్రాసం పెంచడం.. మల్చింగ్ కోసం విత్తనాలు జల్లడం వంటివి చేయాలి. పచ్చదనం ఎంత మాత్రం తగ్గకుండా చర్యలు తీసుకోవాలి. వీబీ జీ రామ్ జీ పనులను అనుసంధానం చేసుకుంటూ జలధార కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలి. రాష్ట్ర వ్యాప్తంగా 50.7 శాతం మేర లోటు వర్షపాతం నమోదైంది.

ప్రకాశం, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల్లో అత్యధిక లోటు వర్షపాతం కన్పిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్లో 30.84 లక్షల హెక్టార్లల్లో సాగు చేయాల్సి ఉండగా... ఎల్ నినో కారణంగా 79 శాతం భూముల్లో సాగు పనులు మొదలు పెట్టారు.

పప్పు ధాన్యాల సాగు మెరుగ్గా ఉన్నా... నూనె గింజల సాగు తక్కువగా ఉంది. కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లోని పంటలపై ఎల్ నినో ప్రభావం ఎక్కువగా కన్పిస్తోంది.

ఇప్పటికే సిద్దం చేసుకున్న కంటింజెన్సీ ప్లాన్ ను సమర్థవంతంగా అమలు చేయాలి. 5.21 లక్షల హెక్టార్లకు పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, పచ్చిరొట్ట ఎరువులు సరఫరా చేశాం.

1.31 లక్షల క్వింటాళ్ల విత్తనాలను 80 శాతం సబ్సిడీతో సరఫరా చేశాం. ఖరీఫ్ కంటింజెన్సీ ప్రణాళిక కోసం రూ. 60 కోట్లు సిద్దం చేసుకున్నాం. అధికారులు క్రమం తప్పకుండా క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలి.

స్థానిక ఎన్నికలు ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధులు ఎల్ నినో అంశంపై గ్రామాల్లో ఎక్కువగా పర్యటించి రైతుల్లో అవగాహన పెంచాలి. పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాల సాగును ప్రోత్సహించడంతో పాటు... డిమాండ్ ఎక్కువగా ఉన్న పంటలను సాగు చేసేలా రైతుల్లో అవగాహన పెంచాలి. వర్షాభావ పంటల సాగు.. వాటి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలనీ సూచించారు.

# రూ.3,200 కోట్ల ముడుపులు ఎవరివి?

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన మద్యం విధానం ద్వారా వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడటమే కాకుండా, విషతుల్యమైన మద్యాన్ని అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ధ్వజమెత్తారు. రూ.3,200 కోట్ల భారీ మద్యం కుంభకోణంపై, కీలక అధికారి సత్యప్రసాద్ వెల్లడించిన అంశాలపై గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పి తీరాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ అక్రమాలను, దోపిడీని తీవ్రంగా ఎండగట్టారు. వైసీపీ పాలనలో వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసి, అధికారులను ఒత్తిడికి గురిచేసి అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

మద్యం విధానంలో భాగంగా సుమారు రూ.3,200 కోట్ల ముడుపులు చేతులు మారినట్లు రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఓఎస్డీ సత్యప్రసాద్ కోర్టుకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారని మంత్రి పార్థసారథి తెలిపారు. ఈ కుంభకోణానికి సంబంధించిన కీలక నిర్ణయాలన్నీ అప్పటి ముఖ్యమంత్రి నివాసమైన తాడేపల్లి ప్యాలెస్‌లోనే తీసుకున్నారని సత్యప్రసాద్ చెప్పినట్లు వార్తలు వస్తున్నాయని తెలిపారు. "నిజాలు బయటపెడుతున్న సత్యప్రసాద్ మానసిక స్థితి సరిగా లేదని వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. తమకు అనుకూలంగా



ఉన్నప్పుడు ఆయన ఆరోగ్యంగా ఉన్నట్లేనా? ఇప్పుడు వాస్తవాలు వెల్లడిస్తుండటంతోనే ఇలాంటి ముద్ర వేసి అసలు అంశాన్ని పక్కదారి పట్టించాలని చూస్తున్నారు. ఈ తప్పుడు ప్రచారాలు ఆపి, ఆరోపణలకు సూటిగా సమాధానం చెప్పాలి" అని పార్థసారథి సవాల్ విసిరారు.

**నగదు లావాదేవీల వెనుక మర్మమేంటి?**

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను పూర్తిగా తొలగించి, కేవలం నగదు లావాదేవీలనే ప్రోత్సహించడం వెనుక ఉన్న మర్మమేంటని పార్థసారథి ప్రశ్నించారు. "కోట్లాది రూపాయల మద్యం విక్రయాలు నగదు రూపంలోనే జరగాలని ఎందుకు ఆదేశించారు? ఆ డబ్బు ఎక్కడికి వెళ్లింది? కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టడం, మాన్యువల్ విధానంలో ఆర్డర్లు కేటాయించడం వంటి చర్యలన్నీ అవినీతి కోసమే" అని ఆయన ఆరోపించారు. మద్యం రవాణా కాంట్రాక్టులను కూడా జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి కేంద్రీకరించి, రేట్లు పెంచి తమ అనుయాయులకు కట్టబెట్టారని విమర్శించారు. మద్యం దుకాణాల్లో సిబ్బంది నియామకాలు, వారి జీతాల చెల్లింపుల్లోనూ భారీగా అక్రమాలు జరిగాయని ఆయన పేర్కొన్నారు.

**ప్రజల ఆరోగ్యంతో చెలగాటం**

2019 ఎన్నికలకు ముందు సంపూర్ణ మద్య నిషేధం అని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నాసిరకం మద్యాన్ని అమ్మి ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టారని పార్థసారథి మండిపడ్డారు. కల్తీ మద్యం తాగి ఎంతోమంది అనారోగ్యం పాలయ్యారని, ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ కూటమి ప్రభుత్వం మద్యం విక్రయాల్లో నాణ్యతకు, పారదర్శకతకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. గౌడ సామాజిక వర్గానికి 10 శాతం దుకాణాలు కేటాయించామని, 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్ ద్వారా నాణ్యతను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. 13 రకాల పరీక్షల తర్వాతే మద్యాన్ని అమ్ముతున్నామని, దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమాలకు తావులేకుండా చూస్తున్నామని వివరించారు. మద్యం కుంభకోణంపై వెల్లువెత్తుతున్న ఆరోపణలపై జగన్ రెడ్డి తన మౌనాన్ని వీడి, ప్రజలకు వాస్తవాలు చెప్పాలని పార్థసారథి పునరుద్ఘాటించారు.

# విద్యాశాఖలో రాజకీయాలకు చోటులేదు

క్లాస్‌రూమ్ నుంచే సమాజంలో మార్పు సాధ్యమని, విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్. సాంకేతికతకు భారతీయ విలువలు జోడిస్తే ప్రపంచ విజేతలుగా ఎదగవచ్చని చెప్పారు. విద్యాశాఖలో రాజకీయాలకు చోటు లేకుండా 'నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్' విధానాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

కాకినాడ జిల్లాలో మంత్రి లోకేశ్ పర్యటించారు. కాకినాడ రూరల్ తిమ్మాపురంలోని ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో నిర్వహించిన భారతీయం కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొనడానికి వచ్చిన లోకేశ్?కి ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే చిన్నరాజప్ప, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ ఘన స్వాగతం పలికారు.

విద్యార్థులు ఆలపించిన వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థులను మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, అంబేద్కర్, అబ్దుల్ కలామ్, విశ్వేశ్వరయ్య తదితరుల పాత్రలను విద్యార్థులు ప్రదర్శించారు. వారి దేశభక్తి సందేశాలు ఆకట్టుకున్నాయి. చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు నైతిక విలువలు, దేశభక్తిపై సందేశం ఇచ్చారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో ముచ్చటించారు. లోకేశ్ తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. దేశభక్తి, త్యాగధనుల స్ఫూర్తి, విలువల విద్యపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

సాంకేతికతకు భారతీయ విలువలు తోడైతే, ప్రపంచ విజేతలుగా ఎదగొచ్చని పిల్లల్లో చిన్నప్పటి నుంచే పెద్దలను, మహిళలను గౌరవించడం గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడం నేర్పించాలని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన సంస్కరణలను ప్రస్తావించిన మంత్రి లోకేశ్ ఈ ఏడాది లక్షా పది వేల మంది విద్యార్థులు ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, ఇంటర్‌లోనూ పది వేల




అడ్మిషన్లు పెరిగాయన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని చెప్పారు. నైతిక విలువలు కూడా తోడైతే ఏపీ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దేశంలోనే ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు.

**నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్**

విద్యాశాఖలో రాజకీయాలకు చోటు లేకుండా 'నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్' విధానాన్ని అమలు చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. యూనిఫాం, పుస్తకాలు, బ్యాగులు, బెల్టులు, షూస్‌లో రాజకీయ పార్టీ రంగులు లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. సమాజంలో మార్పు క్లాస్‌రూమ్ నుంచే ప్రారంభమవుతుందని ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం విద్యార్థి కేంద్రంగా ఉండాలన్నారు.

"ఏఐ, రోబోటిక్స్ గురించి మాట్లాడుతున్నాం వాటికి భారతీయం, నైతిక విలువలు తోడవ్వాలి' అని అప్పుడే మనం ప్రపంచ విజేతలుగా ఎదుగుతామని లోకేశ్ చెప్పారు. చిన్నచిన్న సమస్యలకు కుంగిపోకుండా ఎదురొడ్డి నిలవాలని విద్యార్థులకు మంత్రి సూచించారు. మార్కులు తక్కువ వచ్చాయని, అనుకున్నది సాధించలేకపోయామని తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవద్దని చెప్పారు. ఇంట్లో చెప్పుకోలేని సమస్యలు ఉంటే ఉపాధ్యాయులతో పంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల త్యాగాలను గుర్తుంచుకుని వారు గర్వపడేలా ఎదగాలని పిలుపునిచ్చారు.

"విద్య వల్ల సమాజంలో మార్పు తీసుకురావచ్చు. నాకు విద్యాశాఖను ఇవ్వాలని సీఎంను కోరాను. విద్య, ప్రభుత్వ స్కూళ్లంటే సీఎంకు చాలా ఇష్టం. విద్యావ్యవస్థ రాజకీయాలకు దూరంగా ఉండాలి. గతంలో బాపట్లలో జరిగిన మెగా పీటీఎంకు సీఎం వచ్చారు. నాడు పిల్లలకు పెట్టే భోజనమే సీఎంకు వడ్డించారు. ఈ భోజనం క్వాంటిటీ సరిపోదు, పెంచాలని సీఎం చెప్పారు. ఎక్కడా లేని విధంగా ఏపీలోని ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లు పెరిగాయి. ఓర్పు, సహనం, నైతిక విలువలు మనకు చాలా అవసరం. దేశం కోసం ఆలోచించాలి, దేశం కోసం త్యాగం చేయాలి." – నారా లోకేశ్, విద్యాశాఖ మంత్రి

**సక్సెస్‌కు షార్ట్‌కట్ ఉండదు**

సక్సెస్‌కు షార్ట్‌కట్ ఉండదని హార్డ్‌వర్క్‌తోనే మంచి స్థాయికి వెళ్లగలమని లోకేశ్ అన్నారు. గెలుపు, ఓటమి రెండింటినీ సమానంగా తీసుకోవాలని తల్లిదండ్రులు తలదించుకునేలా కాకుండా తలెత్తుకునేలా చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రముఖ ప్రవచన కర్త, ప్రభుత్వ సలహాదారుడు చాగంటి కోటేశ్వరరావు అన్నారు. దేశ స్వాతంత్ర్యం గత చరిత్ర మాత్రమే కాదని అది భారతీయుల వారసత్వ సంపద అని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు నడయాడిన ప్రదేశాలను సందర్శించడం ద్వారా పిల్లల్లో దేశభక్తి మరింత పెరుగుతుందని చెప్పారు.

స్వాతంత్ర్య పోరాటం గత చరిత్ర కాదు మన భారతీయుల వారసత్వ సంపద అని చాగంటి కోటేశ్వరరావు అన్నారు. ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేసి మనకు స్వేచ్ఛను అందించారన్నారు. ఆ త్యాగాల విలువను తెలుసుకుని భావితరాలకు అందించాలన్నారు. గాంధీ నుంచి అంబేద్కర్ వరకు ప్రకాశం పంతులు నుంచి పొట్టి శ్రీరాములు వరకు దేశం కోసం జీవితాలను అంకితం చేసిన మహనీయుల చరిత్రను పిల్లలకు తెలియజేయాలని చాగంటి కోటేశ్వరరావు సూచించారు.

దేశభక్తి అంటే కేవలం జాతీయ జెండాను ఎగురవేయడం మాత్రమే కాదని స్వేచ్ఛ వెనుక ఉన్న త్యాగాలను గుర్తుంచుకోవడమని చాగంటి కోటేశ్వరరావు అన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి నైతిక విలువలు చరిత్ర పట్ల గౌరవం పెంపొందించేందుకు నిర్వహించిన భారతీయం కార్యక్రమం త్యాగధనుల స్ఫూర్తిని మరోసారి గుర్తుచేసింది.

## అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండూ ముఖ్యమే



-మొదటిపేజీ తరువాయి

"కాంక్రీట్ జంగిల్స్ నుంచి పర్యావరణ హిత నిర్మాణాల గురించి అందరూ ఆలోచించాలి. అభివృద్ధి ఆగకూడదు, అదే సమయంలో పర్యావరణానికి గాయం చేయకూడదు. ఈ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలి" అని ఆయన సూచించారు.

దశాబ్దాలుగా నగరాల విస్తరణ 'గ్రే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ఆధారంగా జరిగిందని, ఇప్పుడు గ్రీన్ గ్రోత్, సర్క్యులర్ గ్రోత్, రీజనరేటివ్ గ్రోత్ వంటి విధానాలు అత్యవసరమని పేర్కొన్నారు. వనరులను అధికంగా వాడే భవనాలు కాకుండా, తెలివిగా వినియోగించుకునే నిర్మాణాలను చేపట్టాలని ఉద్బోధించారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలను దృష్టిలో ఉంచుకునే 'ది ఎర్త్ సెంటర్' నిర్మాణం జరిగిందని, ఇలాంటి భవనాలకే భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు ప్రశంసించారు. ప్రకృతి, సాంకేతికత, ఆధునిక పని వాతావరణాన్ని సమన్వయం చేస్తూ, రీ–సైకిల్ చేసిన టెర్రకోట వంటి పదార్థాలతో ఈ భవనాన్ని నిర్మించడం అభినందనీయమని అన్నారు.

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**

వాతావరణ మార్పులనేవి భవిష్యత్తులో ఎదురయ్యే సమస్య కాదని, ఇప్పటికే మన ముందున్న పెను సవాలని చంద్రబాబు హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని కోరారు. భవన నిర్మాణాల్లో 'నెట్ జీరో' విధానాన్ని పాటించాలని, సోలార్ విద్యుత్ వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. "ప్రతి ఇంటి పైకప్పు ఒక పవర్ ప్లాంట్‌గా మారవచ్చు. ప్రతి నీటి చుక్కను తిరిగి వినియోగించవచ్చు. ప్రతి వ్యర్థాన్ని ఒక వనరుగా మార్చవచ్చు. నీటిని, నేలను కాపాడటమంటే సంపదను సృష్టించడమే" అని ఆయన వివరించారు. చెత్తను కంపోస్టుగా మార్చుకోవడం, రీ–యూజ్ విధానాన్ని అవలంబించడం ద్వారానే స్వచ్ఛ భారత్, స్వచ్ఛ కర్ణాటక, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని అన్నారు.

**అమరావతి – ఒక పర్యావరణ హిత నగరం**

వ్యవసాయంలో జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ గురించి మాట్లాడుతున్నామని, పట్టణాభివృద్ధిలోనూ అదే స్ఫూర్తి అవసరమని చంద్రబాబు అన్నారు. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి సాధించాలనే జాతీయ లక్ష్యంలో ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామిగా ఉంటుందని తెలిపారు. ఏపీలో సుమారు 165 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. ఈ స్ఫూర్తితోనే అమరావతిని పూర్తి పర్యావరణ హిత నగరంగా తీర్చిదిద్దుతున్నామని పునరుద్ఘాటించారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రకృతిని పరిరక్షిస్తూ ఈ అద్భుత ప్రాజెక్టును రూపొందించిన విస్టా స్పేసెస్ బృందాన్ని, వెంకటరమణన్ అసోసియేట్స్ ప్రతినిధులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

## పాకిస్తాన్ లో పెట్రోల్ 384.34, డీజిల్ ధర 415.83

**ఇస్లామాబాద్ :** పశ్చిమాసియాలో రోజురోజుకూ పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధనాన్ని ఆదా చేసేందుకు పాకిస్థాన్ పొదుపు చర్యలను ప్రకటించింది. ఈ ఏడాది పాక్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఇది రెండోసారి. పాకిస్థాన్ మంత్రివర్గం ఆమోదించిన ఈ నిబంధనలు మూడు నెలల పాటు అమలులో ఉంటాయి. ఈ వారంలోనే పాకిస్థాన్ ప్రభుత్వం లీటర్ పెట్రోల్‌పై పీకేఆర్ 4.10, హై–స్పీడ్ డీజిల్‌పై పీకేఆర్ 6.41 చొప్పున ధరలను పెంచింది. దీంతో పెట్రోల్ ధర పీకేఆర్ 384.34కు, డీజిల్ ధర పీకేఆర్ 415.83కు చేరాయి. హార్మూజ్, బాబ్–ఎల్–మండేబ్ జలసంధుల వద్ద భద్రతా పరిస్థితులు క్షీణించడం వల్ల చమురు సరఫరాకు అంతరాయం కలగొచ్చని అధికారికంగా హెచ్చరిస్తూనే ఈ ధరల పెంపును ప్రకటించారు. అదే సమయంలో రియాద్ ఈస్ట్–వెస్ట్ పైప్‌లైన్‌పై దాడితో సహా సౌదీ ఇంధన మౌలిక సదుపాయాలపై జరిగిన దాడుల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగాయి. పెట్రోలియం ఉత్పత్తుల ధరల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వ వాహనాలకు ఇచ్చే ఇంధన కోటాను తగ్గించాలని పాకిస్థాన్ ఆదేశించింది. కొత్త వాహనాల కొనుగోలు, అధికారుల విదేశీ పర్యటనలు, అధికారిక విందులపై (విదేశీ ప్రతినిధులు, సందర్శకులకు ఇచ్చే విందులు మినహా) నిషేధం విధించింది. దీంతో పాటు, ఐటీ సేకరణ మినహా ఇతర మన్నికైన వస్తువులను ప్రభుత్వం కొనుగోలు చేయడాన్ని నిషేధించారు. సమావేశాలను టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించాలని నిర్ణయించారు. మార్కెట్లను రాత్రి 9 గంటలకు, కళ్యాణ మండపాలను 10 గంటలకు, రెస్టారెంట్లను 11 గంటలకు మూసివేయాల్సి ఉంటుంది. అయితే ఔషధ దుకాణాలు, మెడికల్ ల్యాబ్‌లకు ఈ ఆంక్షల నుండి మినహాయింపు ఇచ్చారు. ఏప్రిల్‌లో విధించిన పొదుపు చర్యలను, ఇరుపక్షాల మధ్య శాంతి చర్చలు ప్రారంభం కావడంతో జూన్‌లో ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం ఈ ఆంక్షలు ఇస్లామాబాద్‌కే పరిమితమైనప్పటికీ, ప్రావిన్సులు (రాష్ట్రాలు), ప్రాంతీయ ప్రభుత్వాలు కూడా ఇవే విధానాలను అమలు చేయాలని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో విపరీతంగా పెరుగుతున్న ధరలు, ప్రభుత్వంపై భారాన్ని తట్టుకునే సామర్థ్యాన్ని ఎలా దెబ్బతీస్తున్నాయో పాక్ ఇంధన శాఖ మంత్రి అవాయిస్ లెఘారీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి ముసాదిక్ మాలిక్‌లు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరించారు. మరోవైపు, పెంచిన ధరలను తగ్గించకపోతే వచ్చే వారం దేశవ్యాప్త నిరసనలు చేపడతామని 'జమాత్–ఇ–ఇస్లామీ' (ఏఐ) పార్టీ హెచ్చరించడంతో ప్రజాందోళనలు చెలరేగుతాయనే ఒత్తిడిలో ప్రభుత్వం ఉంది.

## రావణ్ కష్టాలు తీరినట్టేనా

**విజయవాడ :** సోషల్ మీడియా వేదికగా విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేలా ప్రేరేపించారనే తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న యూట్యూబర్ బచ్చలకూరి జోసెఫ్ కేసులో గన్నవరం న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసు విచారణను లోతుగా చేపట్టేందుకు నిందితుడిని ఏడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అప్పగించాలని దర్యాప్తు అధికారులు వేసిన పిటిషన్‌ను కోర్టు ఆమోదించింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం నుంచి గన్నవరం పోలీసులు జోసెఫ్‌ను తమ కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించనున్నారు. యువతను తీవ్రవాదం వైపు ఆకర్షితులయ్యేలా రెచ్చగొట్టే వీడియోలు రూపొందించడం, ఏలూరులో నిర్వహించిన ఒక సమావేశంలో మావోయిస్టు సిద్ధాంతాలను సమర్థిస్తూ, నక్సలిజం వైపు మళ్లేలా ప్రసంగాలు చేశారనే ఆరోపణలపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఇప్పటికే ఆయనపై కఠినమైన చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. రాజ్యాంగ వ్యవస్థలను కూల్చివేయాలనేలా ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రజా శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగించేలా ఉన్నాయని ప్రాథమిక దర్యాప్తులో అధికారులు నిర్ధారించారు. ఈ నేరపూరిత నెట్‌వర్క్ వెనుక ఉన్న అసలు సూత్రధారులను వెలికితీయడానికి కస్టడీ విచారణ తప్పనిసరి అని పోలీసులు కోర్టులో వాదించారు. ముఖ్యంగా కొందరు మాజీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో జోసెఫ్‌కు ఉన్న సంబంధాలు, అతనికి వెనుకనుండి అందుతున్న నిధుల మూలాలు, ఈ ప్రసంగాల వెనుక దాగి ఉన్న రాజకీయ ప్రయోజనాలపై సమగ్రంగా ఆరా తీయాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి, కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుంటూ వారం రోజుల పోలీస్ కస్టడీకి అనుమతినిచ్చారు. కోర్టు అనుమతి లభించడంతో రేపటి నుంచి ప్రారంభమయ్యే విచారణ అత్యంత కీలకంగా మారింది. కస్టడీ సమయంలో జోసెఫ్ డిజిటల్ పరికరాలు, సోషల్ మీడియా ఖాతాల నిర్వహణ, తెరవెనుక సహకరించిన వ్యక్తుల వివరాలను అధికారులు సేకరించనున్నారు. ఈ ఏడు రోజుల విచారణలో ఎలాంటి నిజాలు, కుట్ర కోణాలు వెలుగులోకి వస్తాయనేది కీలకం.

# రావి ఫౌండేషన్ గణపతి నిమజ్జ మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్.

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 20** అయినవిల్లి సత్య దీపిక ఉదయం విలేకరి సెప్టెంబర్ 20: అయినవిల్లి మండలం నేదునూరు గ్రామంలో రావి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి 5 వ వార్షికోత్సవం లో భాగంగా ఏడవ రోజు నిమజ్జ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని శ్రీ వర సిద్ధి వినాయక స్వామి వారినీ దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యుడు బొమ్మి ఇజ్రాయిల్. ఈ సందర్బంగా వారికి మర్యాదపూర్వకంగా కండువా కప్పి ఆహ్వానించిన రావి ఫౌండేషన్ సెక్రెటరీ పాలగుమ్మి వెంకట కృష్ణ.అనంతరం రావి ఫౌండేషన్ గురించి వారు చేస్తున్న సేవలు ప్రతి రోజు ఉచిత వైద్యం, ఉచిత మందులు, అలాగే విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, ప్రతి నెలలో మెడికల్ క్యాంప్స్ జరుగుతాయి అనీ వివరించారు. దానికి మీరు ప్రజలకు చేస్తున్న సేవలు చాలా గొప్పవి అనీ ఇంకా ముందు ముందు మరింత స్థాయికి మీ రావి ఫౌండేషన్ చేరుకోవాలని ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగర శివ సాయి గౌడ్, జానీ, మనోహర్, ఈశ్వర్,మరియు వైఎస్ఆర్సీపీ డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సోషల్ మీడియా సెక్రటరీ అకుమర్తి రమేష్, జిల్లా సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మంద దుర్గారావు పీ గన్నవరం మండల విద్యార్థి విభాగ అధ్యక్షుడు కొండేటి సురేష్ బాబు (నాని), కే జగన్నాధపురం మాజీ ఉప సర్పంచ్ అకుమర్తి దుర్గారావు (ఏడిఆర్) కొడమంచిలి తాతాజీ, మల్లవరపు శ్రీను,బాబ్జి మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..



# యూసీజీ ప్రాజెక్టుపై రైతుల అభిప్రాయాలు తీసుకోవాలి

## రైతులకు అన్యాయం జరిగితే అడ్డుకుంటాం: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య





**చింతలపూడి, సెప్టెంబర్ 20 ( మీ వార్త ప్రతినిధి ):** అభివృద్ధి పేరుతో రైతుల ప్రయోజనాలను విస్మరించొద్దు: అక్కినేని వనజరైతుల ప్రయోజనాల కోసం అన్ని పార్టీలు కలిసి పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య అన్నారు.చింతలపూడి మండలం రేచర్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే సమీపంలోని యూసీజీ బొగ్గు ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ ఆదివారం పరిశీలించారు. అనంతరం స్థానిక రైతులతో సమావేశమై వారి అభిప్రాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల భూములు, భూగర్భ జలాలు, పర్యావరణం, నష్టపరిహారం, ఉపాధి తదితర అంశాలపై రైతులు తమ ఆందోళనలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యూసీజీ ప్రాజెక్టు విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, ప్రజలు, రైతులు కలిసి రైతుల ప్రయోజనాల కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల అభిప్రాయమే తమ అభిప్రాయమని స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలకు సీపీఐ వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరుతో ఎన్నో సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటున్న రైతులకు నష్టం కలిగించడం సరికాదన్నారు. రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల కోసం భూములు తీసుకున్నప్పుడు కూడా రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భూములు కోల్పోయిన వారికి న్యాయమైన నష్టపరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా, ఏ పాలకవర్గం అయినా రైతుల భూములకు బదులుగా భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన ఈడిఅర్ నివేదికను ఇప్పటివరకు ప్రజల ముందుకు తీసుకురాలేదని అన్నారు. అధికారులు రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేయకూడదని, అభ్యంతరాలు వ్యక్తం చేసే రైతులను బెదిరించడం, ఒత్తిడి చేయడం, బలవంతంగా సంతకాలు తీసుకోవడం వంటి చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు.స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల్లో 75 శాతం ప్రాధాన్యత కల్పించేలా జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు వల్ల భూగర్భ జలాలు, పర్యావరణంపై ఎలాంటి ప్రభావం ఉండదని ప్రభుత్వం చెబితే, అందుకు సంబంధించిన శాస్త్రీయ ఆధారాలను ప్రజల ముందుంచాలని కోరారు.బొగ్గును మండించే ప్రక్రియలో వెలువడే వాయువులు, వాటి నియంత్రణ, ప్రాజెక్టుకు అవసరమైన నీటిని ఎక్కడి నుంచి తీసుకువస్తారు అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు. విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో పరిశ్రమలకు నీటి అవసరాలపై ఉన్న సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని, ఈ ప్రాజెక్టుకు ఎంత నీరు అవసరం, ఆ నీటిని ఎలా సమకూరుస్తారనే అంశాలను కూడా ప్రజలకు తెలియజేయాలని కోరారు.చింతలపూడి ఎత్తిపోతల పథకం ఎన్నో సంవత్సరాలుగా పూర్తికాకపోవడం, బడ్జెట్ విషయంలో స్పష్టత లేకపోవడం వంటి అంశాలను కూడా ఆయన ప్రస్తావించారు. చింతలపూడి ప్రాంత ప్రజలు, రైతులకు ఇప్పటికే నష్టం జరిగిందని, వారి సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పూర్తి మద్దతుతో పోరాటం చేస్తుందని తెలిపారు. త్వరలో ఏలూరులో శాస్త్రవేత్తలను తీసుకువచ్చి యూసీజీ ప్రాజెక్టుపై సమగ్రంగా అధ్యయనం చేయించి పూర్తి నివేదిక తీసుకుంటామని ఈశ్వరయ్య వెల్లడించారు.సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ ఎక్కడ అభివృద్ధి జరిగినా రైతులు, సామాన్య ప్రజలు తమ భూములు, జీవనోపాధిని త్యాగం చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం అనేక ప్రాజెక్టులకు లక్షల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని, అయితే అభివృద్ధి పేరుతో రైతుల ప్రయోజనాలను విస్మరించకూడదని స్పష్టం చేశారు. యూసీజీ ప్రాజెక్టు కేవలం ఒకటి రెండు గ్రామాలకు సంబంధించిన అంశం కాదని, చుట్టుపక్కల గ్రామాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం కనిపించని ప్రభావాలు భవిష్యత్‌లో బయటపడే అవకాశం ఉందని, అందుకే ప్రాజెక్టు ప్రారంభానికి ముందే అన్ని అంశాలను శాస్త్రీయంగా పరిశీలించాలని కోరారు.ప్రజలు, రైతుల అభిప్రాయాలు తీసుకోకుండా యూసీజీ ప్రాజెక్టు పనులు చేపట్టకూడదని వనజ స్పష్టం చేశారు. గ్రామ సభలు నిర్వహించి ప్రతి గ్రామంలోని ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు వల్ల భూములు, వ్యవసాయం, భూగర్భ జలాలు, పర్యావరణం, ప్రజల జీవనంపై ఎలాంటి ప్రభావం ఉంటుందో ప్రభుత్వం ప్రజలకు వివరించాలని కోరారు.భోపాల్ ఘటనను ఒకసారి గుర్తు చేసుకోవాలని ఆమె అన్నారు. చిన్న సమస్యలను సకాలంలో పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో అవి పెద్ద సమస్యలుగా మారే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. యూసీజీ ప్రాజెక్టు విషయంలో రేపు ఏదైనా సమస్య ఏర్పడితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రైతులకు అన్యాయం జరిగితే కచ్చితంగా అడ్డుకుని పోరాటం చేస్తామని వనజ హెచ్చరించారు. గతంలో కొయ్యలగూడెం నావీ డిపో ప్రాజెక్టు ఏర్పాటు విషయంలో కూడా రైతులతో కలిసి సీపీఐ పోరాటం చేసిందని గుర్తుచేశారు. రైతులు, ప్రజలతో కలిసి కలెక్టర్‌ను కలిసి సమస్యలను వివరించామని చెప్పారు.యూసీజీ ప్రాజెక్టు విషయంలో రిలయన్స్ సంస్థ, కేంద్ర ప్రభుత్వం పేర్లతో ప్రజలకు భిన్నమైన సమాచారం వెళ్లకుండా ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కంటే ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు.

అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు కలిసి రైతులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. రైతులకు, ప్రజలకు సీపీఐ అండగా ఉంటుందని, వారి హక్కులకు భంగం కలిగితే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని తెలిపారు.

సీపీఐ సీనియర్ నాయకులు వసంతరావు మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకం, గ్రీన్‌ఫీల్డ్ హైవే వంటి అభివృద్ధి పనుల కారణంగా ఇప్పటికే రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.2017లో అప్పటి మంత్రి పీతల సుజాత ఈ ప్రాంతంలో బొగ్గు తీయనున్నట్లు ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రాజెక్టు టెండర్ దశకు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు వచ్చి ప్రాజెక్టు పూర్తి వివరాలను వివరించాలని అన్నారు.యూసీజీ ప్రాజెక్టు వల్ల భూగర్భ జలాలు కలుషితం కావని, పర్యావరణానికి నష్టం ఉండదని ప్రభుత్వం భావిస్తే, అందుకు సంబంధించిన శాస్త్రీయ నివేదికలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. బొగ్గు ప్రక్రియలో వెలువడే వాయువులను ఎలా నియంత్రిస్తారు, ప్రాజెక్టుకు అవసరమైన నీటిని ఎక్కడి నుంచి సమకూరుస్తారు, పర్యావరణ పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనే విషయాలను ప్రభుత్వం స్పష్టంగా తెలియజేయాలని కోరారు.రైతులను బెదిరించి లేదా ఒత్తిడి చేసి భూములు తీసుకోవడాన్ని సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వసంతరావు అన్నారు. ప్రజలకు పూర్తి సమాచారం ఇచ్చి, వారి అభిప్రాయాలను తీసుకుని, గ్రామ సభల ద్వారా నిర్ణయ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.చింతలపూడి ప్రాంత రైతులు, ప్రజలు చేపట్టే పోరాటానికి సీపీఐ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. రైతుల భూములు, జీవనోపాధి, భవిష్యత్ తరాల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని స్థాయిల్లో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సీపీఐ నాయకులు,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సిపిఐ జిల్లా కార్యదర్శి మనవ కృష్ణ, చైతన్య సిపిఐ సీనియర్ నాయకులు ఎం వసంతరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కారం ధారయ, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మనవ యామిని, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య, సిపిఐ మండల కార్యదర్శి తోర్లపాటి బాబు, రైతులు చిక్కాల శ్రీనివాసరావు, కంచర్ల శ్రీనివాసరావు, కొనకల్లా రాఘవ, జడ్పిటిసి ఎం నీరజ, ఎంపీపీ బి రాంబాబు, ఆది హరి, ఎక్స్ సర్పంచి శివరామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాడిస రాము, జంపన రమణ, రాజు ,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం బాల యేసు, కురెళ్ళ వరప్రసాద్, టి ఆంజనేయరాజు, కే నాగరాజు, బి ఎన్ సాగర్, బజంత్రీ శ్రీనివాస్ ,ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు, రేచర్ల ఎర్రగుంటపల్లి శెట్టి వారి గూడెం నామవరం వెంకటాపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గొల్లపల్లి అమూల్య



**రాజోలు, సెప్టెంబర్ 20 ( మీ వార్త విలేఖరి).** మంత్రి నారా లోకేష్ ఆదివారం కాకినాడ రూరల్ నియోజకవర్గంలో పర్యటించారు . తిమ్మాపురంలోని ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలను సందర్శన అనంతరం రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజోలు నియోజకవర్గం ఇన్చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మరియు నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులపై మంత్రి లోకేష్ అడిగితెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసినట్లు అమూల్య తెలియజేశారు.

# టీడీపీ కార్యకర్తలకు కృత్రిమ కాళ్లు అందజేసిన టీడీపీ యువనేత దాకారపు కృష్ణ



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 20 ( మీ వార్త ప్రతినిధి ):**పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తల సంక్షేమం కోసం టీడీపీ యువనేత దాకారపు కృష్ణ సుమారు రూ.60,000 విలువైన కృత్రిమ కాళ్లను అందజేశారు.7వ వార్డుకు చెందిన మార్లపూడి కుమారస్వామి, 28వ వార్డు అధ్యక్షుడు కొత్తూరు సత్తిబాబులకు కృత్రిమ కాళ్లను అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిషోర్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారి అవసరాలను గుర్తించి సహాయం అందించడం అభినందనీయమన్నారు. పరిమి సత్తిపండు మాట్లాడుతూ దాకారపు కృష్ణ కార్యకర్తల సంక్షేమం పట్ల చూపుతున్న చొరవను ఆయన అభినందించారు. శారీరక ఇబ్బందులను అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారి సంక్షేమం కోసం తమ వంతు సహకారం కొనసాగిస్తామని టీడీపీ నాయకులు పేర్కొన్నారు.ః

# చేగొండపల్లిలో ఘనంగా వినాయకచవితి ఉత్సవాలు

## 2000 మందికి అన్నదానం.. ఘనంగా వినాయకుడి ఊరేగింపు





**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 20** పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో వినాయకచవితి ఉత్సవాలను పురస్కరించుకుని చేగొండపల్లిలో వినాయక కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 2,000 మంది భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం అందించారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. భక్తులు భజనలు, కోలాటాలతో ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. వినాయక నామస్మరణతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వినాయకచవితి వేడుకల్లో గ్రామస్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజలు.

శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం.

విగ్రహ దాతలు దగ్గుల నర్సిరెడ్డి లీలా కుమారి దంపతులు.

సుమారు 1800 మంది భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమం.



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.20.9.2026** తల్లాడ మండల కేంద్రం పరిధిలోని శ్రీ కృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చతుర్థి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారి విగ్రహాన్ని దాతలు దగ్గుల నర్సిరెడ్డి శివలీలాకుమారి దంపతులు మరియు వారి కుమారులు సౌజన్యంతో ఏర్పాటు చేశారు. విఘ్నేశ్వరుని మండపంలో ఆదివారం పీటల మీద మొక్క రాంబాబు దంపతులు,మొక్క ఉపేందర్ దంపతులు కూర్చొని వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు,హోమాలు, హారతి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. స్థానిక భక్తులు, మహిళలు,వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అక్షతలు వేసి ఆశీస్సులు పొందారు.
పూజా కార్యక్రమాల అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మరియు విగ్రహ దాతల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అన్నదానంలో సుమారు 1800 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరికె నాగేశ్వరరావు, నాయకులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి,దగ్గుల శ్రీనివాసరెడ్డి,మొక్క కృష్ణార్జున్,మొక్క సత్యనారాయణ,దగ్గుల అప్పిరెడ్డి,మునుకూరి అప్పిరెడ్డి,గుండ్ల వెంకటి,శ్రీ కృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మొక్క నరసింహారావు, అనుమోలు రామకృష్ణ,గుడిపల్లి నారాయణ,పెరికె రాము,కొత్తగుళ్ల సత్యనారాయణ, ముత్యాలు,సైదారావు, లక్ష్మణ్ బొగ్గవరపు, రాజారావు,గరిడేపల్లి సత్యం,గరిడేపల్లి రాము,మంజుల కృష్ణ,అనుమోలు వంశీ,బొడ్డు బాలకృష్ణ,రాకేష్, సత్యనారాయణ లచ్చి,గ్రామ పెద్దలు, భక్తులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# హమారా ప్రసాద్ అరెస్ట్ పైన హర్షం వ్యక్తం చేసిన అంబేద్కర్ యువజన కమిటీ



**కుకునూరు సెప్టెంబర్ 20 (మి వార్తా ప్రతినిధి)** కుకునూరు మండలం కేంద్రం లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి హమారా ప్రసాద్ ,అనే వ్యక్తి కల్పిత పుస్తకాన్ని రూపొందించి, మహానుభావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ గారిని కించపరిచే విధంగా అనేక తప్పుడు ఆరోపణలు చేసిన నేపథ్యంలో హైదరాబాద్ లో హైకోర్టు ఇచ్చిన తీర్పు కి ఆయనను అరెస్ట్ చేయడం హర్షినిమని . అంబేద్కర్ యువజన కమిటీ అన్నారు కుకునూరు, కివ్వకా లో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.
భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ హక్కులు, స్వేచ్ఛలు కల్పించడంతో పాటు, చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రాన్ని మనకు అందించన మహానుభావుడు ని హేహయమైన పదలాతో పుస్తకం రాసి ఇలాంటి హేతు వాదులను అరెస్టు చేయటం మంచి పరిణంగా బావిస్తూ న్నాము అన్నారు. చట్టపరమైన ప్రక్రియలో భాగంగా జరిగిన ఈ అరెస్ట్‌ను స్వాగతిస్తూ, మహానుభావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు .
ఈ కార్యక్రమంలో దార సంజీవరావు ,మాచర్ల పోతురాజు , గంజి వెంకట్రావు ,మాచర్ల సుధాకర్ , బుడగల రవి కుమార్ , తెల్ల మల్ల సంతోష్ కుమార్ , రాయి రవి కుమార్ ,పూల దాసు రమేష్ , తదితరలు పాల్గొన్నారు...

# ముక్కోల్లు గ్రామ ఎం పి టి సియర్రంశెట్టి శ్రీనివాసరావు(శ్రీను) తండ్రి కి నివాళులర్పించిన

ఉప్పాల రాము



**గూడూరు సెప్టెంబర్ 20(మీ వార్త ప్రతినిధి)** యర్రంశెట్టి సుబ్బారావు గారి పార్థివ దేహానికి నివాళులర్పించిన శ్రీ ఉప్పాల రాము ,గూడూరు మండలం ముక్కోల్లు గ్రామ ఎం పి టి సి యర్రంశెట్టి శ్రీనివాసరావు(శ్రీను) తండ్రి యర్రంశెట్టి సుబ్బారావు గారు మరణించగా వారి పార్ధవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులు కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఉప్పాల రాము ,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...

# సామర్లకోట రైల్వే స్టేషన్ లో 'స్వచ్ఛత హి సేవా' కార్యక్రమం




**సామర్లకోట సెప్టెంబర్ 20 న్యూస్ (మీ వార్త ప్రతినిధి)** భారతీయ రైల్వే ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవా - 2026 కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్15వరకుజరగనున్నాయి. దానిలో భాగంగా ఆదివారం సామర్లకోట జంక్షన్ రైల్వే స్టేషన్ లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ఆవరణం, కాలనీ, పార్కింగ్ ఏరియాల్లో శ్రమదానం చేసి చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది పాల్గొన్నారు. అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ప్రభాకర్, స్టేషన్ మేనేజర్ రమేష్, హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గిరి, కమర్షియల్ ఇన్స్పెక్టర్ మధు, స్టేషన్ మాస్టర్స్ దీపక్ రాజ్ , హేమసుందర్ ఆర్ పి ఎఫ్ సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ల స్టాఫ్, రిటైర్డ్ ఎంప్లాయిస్ కాలనీ ప్రజలు మరియు కాంట్రాక్ట్ స్టాఫ్ పాల్గొని స్టేషన్ ను శుభ్రం చేశారు

# కడియద్దలో భక్తిశ్రద్ధలతో చిన్నారులతో లక్ష్మీ గణపతి సరస్వతి వ్రతం



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 20 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం కడియద్దలో శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం వద్ద ఆదివారం బాలబాలికలతో గణపతి సరస్వతి వ్రతం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు చిన్నారులకు మంచి విద్యాబుద్ధులు రావాలని కోరుతూ గ్రామంలో చిన్నారులకు ఈ వ్రతం చేయించడం ఆనవాయి తీగా వస్తోంది. చిన్నారులు ఈ ఆలయం వద్ద పూజలు చేసేందుకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ పూజా కార్యక్రమాలను శ్రీలక్ష్మీగణపతి దేవాలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

# రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘ కార్యవర్గ సమావేశము

రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘ నూతన ప్రధాన కార్యదర్శి గా చెంగల మహేష్



**అమరావతి సెప్టెంబర్ 20(మీ వార్త ప్రతినిధి)** ఈ రోజున విజయవాడ గాంధీనగర్ లో ఉన్న హోటల్ సన్ స్క్వేర్ లో రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘ అధ్యక్షులు శ్రీ వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశము జరిగినది ఈ సమావేశములో రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యొక్క నూతన ప్రధాన కార్యదర్శిగా చెంగల మహేష్ గారిని ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులు సుబ్రహ్మణ్యేశ్వర మాట్లాడుతూ పదహారు లక్షలు ఉన్న దేవాంగ కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాము రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలవారు దేవాంగ కులస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వవలసినదిగా కోరుచున్నారు ఈ సమావేశములో పృథ్వీరవి గారు కార్యదర్శి సంఘ పెద్దలు బొమ్మన దుర్గాప్రసాద్ గారు నక్కిన చిన్నవెంకట్రాయుడు గారు బండారు ఆనందప్రసాద్ గారు మహిళ అధ్యక్షురాలు బండ్ల తిరుమలా దేవి గారు ప్రధాన కార్యదర్శి మాడా మాధవి గారు చప్పరం మల్లికార్జున రావు గారు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కరకవలసలో భక్తి శ్రద్ధతో అన్న సంతర్పణ.





**అనంతగిరి,సెప్టెంబర్ 20 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం వాలసి పంచాయతీ కరకవలస గ్రామంలో గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఏటా ఎంతో వైభోగంగా ఉత్సాహంగా జరుపుకుంటున్న వరసిద్ధి వినాయక చవితి పండుగని పురస్కరించుకొని మూడవ రోజు గణపతి నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం ఉన్నందున ఒక రోజు ముందుగా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో అన్నదాన పరమో ధర్మంగా భావించి ప్రతి ఏట అనవాయితీగా జరుపుకున్నట్లు ఈ ఏట కూడా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నమని కమిటీ వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు భక్తులు గ్రామస్తులు పాల్గొని సంపూర్ణ తృప్తితో స్వీకరించి భక్తులు ప్రతి ఒక్కరూ భగవంతుని ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ నిర్వాహణలో భక్తులకు ఎలాంటి అవంచనియ ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద జన్ని పండన్న,కేరంగి ధర్మన్న,సంబె లచ్చన్న,బాలరాజు,మాజీ సర్పంచ్ గురుమూర్తి,సుందర్,నగేష్,సన్యాసిరావు, రామకృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుటాలలో గణపతి ఊరేగింపులో జగదీశ్వరి విజయ్ నాయక్ దంపతులు



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 20** పోలవరం మండలం గుటాల గ్రామంలో నిర్వహించిన గణపతి నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ్ నాయక్ దంపతులు పాల్గొన్నారు. వారు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం గణపతి ఊరేగింపులో భక్తులతో కలిసి పాల్గొన్నారు. భక్తులు గణపతి నామస్మరణలతో ఉత్సాహంగా ఊరేగింపును నిర్వహించారు. యువత, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. డప్పులు, భక్తి గీతాలతో గుటాల గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జగదీశ్వరి దంపతులు గ్రామస్థులకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గణపతి ఊరేగింపు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగింది.

# జనసేన నాయకులు వైసీపీలో చేరడం అవాస్తవం.. జనసేన నాయకులు





**సామర్లకోట సెప్టెంబర్ 20న్యూస్ (మీ వార్త ప్రతినిధి)** వేట్లపాలెం గ్రామానికి చెందిన పదిమంది జనసేన నాయకులు వైసిపి పార్టీలో చేరారు అనే విషయం సోషల్ మీడియా ద్వారా ప్రచారం అవుతుందని ఇది అవాస్తవమని వైసిపిలో చేరిన ఏ ఒక్క వ్యక్తి జనసేన పార్టీలో తిరగలేదని జనసేన కండువా కప్పుకోలేదని జనసేనలో సభ్యత్వం పొందలేదని వేట్లపాలెం జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.. వైసీపీ పార్టీకి చెందిన వ్యక్తులను తిరిగి వైసీపీలో చేర్చుకుంటూ వారు జనసేన పార్టీకి చెందిన వారు అనడం ఎంతవరకు సబబు అని.. మీకు దమ్ము ఉంటే ఒక జన సైనికుడినైనా మీ పార్టీలోకి ఆహ్వానించండి అంటూ ఆదివారం సామర్లకోట మండలం వేటపాలెం గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన నాయకులు మీడియా సమకంగా చాలా చేశారు.. గత కొద్దికాలంగా వైసీపీ ప్రధాన నాయకులు అందరూ జనసేన మరియు టిడిపి కండువా కప్పుకోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో వైసిపి నాయకులు కావాలనే ప్రజలను మభ్య పెట్టేందుకు జనసేన నాయకులు వైసిపిలో చేరారని దుష్ప్రచారం చేస్తున్నట్లు మీడియాకు జనసేన నాయకులు తెలిపారు. అసలు పెద్దాపురంలో ఏ పార్టీ బలపడుతుంది ఏ పార్టీ బలహీన పడుతుంది.. జరగనున్న లోకల్ ఎన్నికల్లో హవా ఎవరిది.. ఏ పార్టీ నుండి ఏ పార్టీకి నాయకులు కార్యకర్తలు మారుతున్నారు అనే విషయంపై నియోజకవర్గ ప్రజల్లో అయోమయ పరిస్థితి ఏర్పడింది లోకల్ ఎన్నికలు ముగిసే వరకు ఎవరు గొప్పవారు అనే విషయాన్ని వేచి చూడక తప్పదు.. ఈ యొక్క మీడియా సమావేశం వేట్లపాలెం గ్రామంలో జనసేన నాయకులు పాలచర్ల సతీష్ కుమార్, యు అప్పన్న, లింగం రాజు, జి జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఎస్సీ కాలనీలో రూ.70 వేల పలికిన గణేష్ లడ్డూ



**జీలుగుమిల్లి,( మీ వార్త ప్రతినిధి)** జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం ఎస్సీ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లడ్డూ ప్రసాదం వేలం నిర్వహించగా భక్తుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. ఈ వేలంలో లడ్డూ రూ.70 వేల ధర పలికి భక్తుల చేత కైవసం చేసుకుంది. లడ్డూ వేలంలో గ్రామానికి చెందిన కడిమి సాయి, జాల వెంకటేశ్వరరావు, గంధం జయరాజు, గంధం పెద్ద వెంకటేశ్వరరావు, కోడెల్లి చిన్ని, కలపాల వెంకటేశ్వరరావు, నార్లపాటి పున్నయ్య పాల్గొని రూ.70 వేలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం గ్రామంలో గణనాథుడిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ ప్రత్యేకంగా ఊరేగింపు నిర్వహించారు. డప్పులు, భక్తిగీతాలు, నినాదాలతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. చిన్నారులు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం గణనాథుడికి వీడ్కోలు పలుకుతూ నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు..

# దొంతాలి డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన మంత్రి నారాయణ






**నెల్లూరు జిల్లా సిటీ సెప్టెంబర్ 20 (మీ వార్తా ప్రతినిధి )** ప్రాసెసింగ్ ప్లాంట్ పనులను పర్యవేక్షించిన మంత్రి. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ డిజైన్ ను మంత్రికి చూపించిన జిందాల్ కంపెనీ సౌత్ వి వెస్ట్ ఆపరేషన్స్ ప్రెసిడెంట్ ఎంవీ చారి. ఏడాదిన్నరలో ప్లాంట్ పనులు పూర్తి చేయాలని సూచించిన మంత్రి గత ప్రభుత్వం చెత్త పరిపాలన చేసింది ప్రజలపై చెత్తపన్ను వేసింది 153 లక్షల టన్నుల చెత్తను రాష్ట్రంపై వదిలి వెళ్ళింది చెత్తను కుప్పలు కుప్పలుగా వదిలి వెళ్ళింది
సీఎం ఆదేశాలతో గతేడాది అక్టోబర్ 2 కల్లా గ్రౌండ్ లెవల్ లో ఉన్న 85 లక్షల టన్నుల చెత్త తొలగించాము. గ్రౌండ్ లెవల్ కంటే కిందవున్న 58 లక్షల టన్నుల చెత్తను ఇప్పటివరకు తొలగించాము.
మిగిలిన పదిలక్షల టన్నుల చెత్తను ఈ అక్టోబర్ 2 లోపు క్లియర్ చేస్తాము. మరో 10 లక్షల టన్నులు ప్రాసెస్ అవుతోంది
గుంటూరు,విశాఖలో వెస్ట్ టు ఎనర్జీ ప్లాంటుల్లో రోజుకి 2800 టన్నుల చెత్త బర్న్ అయ్యి విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది 2014 లో శాంక్షన్ చేసిన ప్లాంట్లను గత పాలకులు రద్దు చేశారు
అ ప్లాంట్లన్నీ పూర్తయి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా రోజుకు వచ్చే 7 వేల టన్నుల చెత్త ఆ రోజే బర్న్ అయిపోయేది . అవగాహన,విజన్ లేక ప్లాంట్ల ఏర్పాటును గాలికి వదిలేశారు మా ప్రభుత్వం వచ్చాక మరో ఆరు ప్లాంట్ల ఏర్పాటుకు సీఎం అనుమతిచ్చారు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి రాష్ట్రంలో 107 ప్రాసెసింగ్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి.
ఇప్పటికే కొన్ని ప్రాసెసింగ్ ప్లాంట్లు ప్రారంభించాము
దొంతాలిలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పనులను జిందాల్ కంపెనీ చేస్తోంది అది పూర్తయితే ప్లాంట్ కి 100 కిలోమీటర్ల పరిధిలో ఉంటే చెత్తను ఏరోజుకారోజు బర్న్ చేస్తాము. ఏపీ ని చెత్తరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాము సీఎం విజన్ వల్లే ప్రజారోగ్య పరిరక్షణ దిశగా అడుగులు వేస్తున్నాము
ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మఠం విజయభాస్కర్ కు గౌరవ డాక్టరేట్



**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 20 ( మీ వార్త ప్రతినిధి ):** పోలవరం జిల్లా రంపచోడవరం ఎస్టీ నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం కింద్ర పంచాయితీ అనంతగిరి గ్రామానికి చెందిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి భర్త మఠం విజయభాస్కర్ డాక్టరేట్ పొందారు. దక్షిణాఫ్రికాలోని ఎపికైజో ప్రాఫెటిక్ బైబిల్ యూనివర్సిటీ సామాజిక సేవలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి హెచ్ డి ) గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. సామాజిక సేవ, నాయకత్వ రంగాల్లో చేసిన సేవలను గుర్తిస్తూ ఈ గౌరవ పురస్కారం అందించారు. విశాఖపట్నంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో మఠం విజయభాస్కర్ ఈ గౌరవం అందుకున్నారు. రంపచోడవరం శాసన సభ్యురాలు శ్రీమతి మిరియాల శిరీష దేవి భర్త అయిన మఠం విజయభాస్కర్ రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులుగా నియోజకవర్గంలో నాయికునిగా పని చేయడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. ముఖ్యంగా సొంత వాహనాన్ని అంబులెన్స్ గా మార్చి గిరిజన ప్రాంతంలో ప్రజలకు ఉచిత సేవ అందిస్తున్నారు. అలాగే నియోజకవర్గంలో ఆసుపత్రుల నుండి రోగులు రాకపోకలు సాగించడానికి వీలుగా ఒక ఆటో ఏర్పాటు చేసి ఉచిత సేవలు అందిస్తున్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో రక్షిత మంచినీటి సరఫరా లేని ప్రాంతాల్లో సొంత నిధులు నిధులతో పైప్ లైన్లు ఏర్పాటు చేసి గిరిజనులకు రక్షిత మంచినీరు అందించేందుకు ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే రాజవొమ్మంగి తో సహా పలు ప్రాంతాల్లో బస్ షెల్టర్లు నిర్మించి ప్రజలకు నీడ కల్పించడానికి సొంత నిధులను వినియోగించారు. ఇంకా గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలోను, ఆర్థికంగా ఇబ్బందులు పడే వారికి ఆర్థిక సహాయం అందించి పలుసార్లు ఆదుకున్నారు. మఠం విజయ భాస్కర్ కు గౌరవ డాక్టరేట్ లభించడంపై నియోజకవర్గంలో పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ పెట్ట ప్రభాకర్ డాక్టర్ కె ఇందిరా ప్రియదర్శిని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అవధానుల మురళీకృష్ణ నొక్కు భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సుడిగాలి పర్యటన

## వినాయక మండపాల్లో సందడి



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 20 ( మీ వార్త ప్రతినిధి ):** చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆదివారం పట్టణం లో సుడిగాలి పర్యటన చేశారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన దర్శించుకున్నారు. పట్టణంలో గణేష్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే పర్యటనకు విశేష స్పందన లభించింది. ప్రతి మండపం వద్దకు వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టణ ప్రజల సుఖ సంతోషాల కోసం ప్రార్థించారు. పలు వినాయక మండపాల కమిటీలు నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాలలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భక్తులతో కలిసి భోజనం చేస్తూ, ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం అంటేనే భక్తి భావానికి, ఐక్యతకు ప్రతీక. ప్రతి ఏడాది వినాయక చవితిని ఇంత ఘనంగా, ఐక్యంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. యువత భక్తితో పాటు సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయం" అని అన్నారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బీజేపీ శ్రేణులు, మండప నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఎక్కడికక్కడ బాణసంచా కాల్చి, పూలమాలలతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు, యువ నాయకులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి

**పెంటపాడు సెప్టెంబర్ 20 (మీ వార్త ప్రతినిధి)** ప్రత్తిపాడు గ్రామానికి చెందిన తాడిపర్తి వెంకటేశ్వరరావు (జమలయ్య) అనారోగ్యంతో మరణించారు. వారి భార్య తాడిపర్తి కోట సత్యవతికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) నుంచి 62,486 రూపాయలను వైద్య ఖర్చుల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, పెంటపాడు మండల ప్రధాన కార్యదర్శి మరియు ప్రత్తిపాడు గ్రామ జనసేన పార్టీ ఇంచార్జ్ చెరుకూరి జగత్ సోమ శేఖర్ (పండు) పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా పరిష్కార వేదిక

## సోమవారం మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహణ

## ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు



**మార్కాపురం : సెప్టెంబర్ 21 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టే ఉద్దేశంతో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈ సోమవారం మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ "ఎం.విజయ సునీత" తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ, సామాజిక, ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలను ఈ వేదిక ద్వారా అధికారులకు నేరుగా తెలియజేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను అధికారులు స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల ద్వారా అవసరమైన చర్యలు చేపట్టేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో స్పష్టంగా రాసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. అర్జీలో సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు, సంబంధిత ప్రాంతం, అవసరమైన ఇతర సమాచారాన్ని స్పష్టంగా పొందుపరచడంతో పాటు, అవసరమైన పత్రాల ప్రతులను జతచేయాలని కోరారు. దీనివల్ల సమస్యను పరిశీలించి, సంబంధిత శాఖకు పంపించి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రజలు సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో జరిగే ప్రజా పరిష్కార వేదికకు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత కోరారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# స్వర్గీయ పడాల గారి విగ్రహావిష్కరణ లో పాల్గొన్న - ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ప్రసాద్ మరియు గొల్లపల్లి అమూల్య.



**సఖినేటిపల్లి సెప్టెంబర్ 20 ( మీ వార్త విలేఖరి రవి).**
సఖినేటిపల్లి లంక గ్రామ అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన, సఖినేటిపల్లి లంక మాజీ ఎంపీటీసీ సభ్యులు పడాల సత్యనారాయణ (చిన్న ఎమ్మెల్యే) గారి నిలువెత్తు శిలా విగ్రహ ఆవిష్కరణలో స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ దేవ వరప్రసాద్ తో కలసి టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవ వరప్రసాద్ మరియు అమూల్య మాట్లాడుతూ ఈ లోకంలో చాలామంది పుడుతూ ఉంటారు చనిపోతూ ఉంటారు కానీ కొంతమంది మాత్రమే వారు చేసిన మంచి పనుల ద్వారా మాటల ద్వారా చరిత్రలో నిలిచిపోతారని అలాంటి వారిలో పడాల సత్యనారాయణ గారు ఒకరని గుర్తు చేశారు. ఈ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ భూపతి రాజు ఈశ్వర రాజు వర్మ, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల నరసింహారావు, సకినేటిపల్లి మండల పార్టీ అధ్యక్షులు తాడి సత్యనారాయణ, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గుబ్బల ఫణి కుమార్, జనసేన జిల్లా పార్టీ అధ్యక్షులు అడబాల సత్తిబాబు, ఎంపిపి శ్రీమతి మేడిచెర్ల సత్యవాణి, జనసేన నియోజకవర్గ అధ్యక్షులు మాలే శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు జక్కంపూడి శ్రీదేవి, ఎంపీపీ వీరా మల్లిబాబు, స్థానిక టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పప్పుల శివప్రసాద్, పులగం రమేష్, కొండా కిషోర్, పోతురాజు కృష్ణ, అయినవిల్లి సత్యనారాయణ, తదితర కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# మలికిపురంలో ఇంటింటా అంబేడ్కర్ బుక్ లెట్స్ ఆవిష్కరణ



**మలికిపురం సెప్టెంబర్ 20 ( మీ వార్త విలేఖరి రవి).** దళిత చైతన్య వేదిక ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటిటా అంబేడ్కర్ కరపత్రాన్ని మలికిపురం ఫూలే అంబేడ్కర్ భవనంలో రాజోలు నియోజకవర్గ దళిత సంఘాల జేఏసీ నాయకులు బత్తుల లక్ష్మణరావు, దేవ రాజేంద్రప్రసాద్, తోటే ప్రతాప్ లు ఆదివారం ఆవిష్కరించారు. ఈ మేరకు జేఏసీ నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఇంటికి అంబేడ్కర్ భావజాలాన్ని తీసుకెళ్ళుతున్న దళిత చైతన్య వేదిక కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్నట్లు తెలిపారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తాంమంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఇంటింటా అంబేడ్కర్ కార్యక్రమానికి రూపకల్పన చేసిన దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణను జేఏసీ నాయకులు శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మట్టా సురేష్, చిలకపాటి శ్రీధర్, డాక్టర్ జేసురత్నం, చెల్లుబోయిన తాతారావు, గెడ్డం ప్రభాకర రావు, బత్తుల రవి ప్రసాద్, వి చిట్టిబాబు, మోకా రమేష్, తోటే రాజేష్, మందపాటి మధు, బొడ్డపల్లి ప్రసాద్, గోగి మోహన్, మెడబల శ్యాం శేఖర్, పొన్నమాటి భాస్కర్, బుంగ శ్రీను, తాడి మొన్మోహన్ రెడ్డి, తాడి సహదేవుడు, తాడి నీలకంఠం, గుబ్బం మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే ఆరోగ్యానికి అసలైన పునాది: ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 20 (మీ వార్త ప్రతినిధి)** పరిసరాల పరిశుభ్రతే మానవాళి ఆరోగ్యానికి అసలైన పునాది అని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఉద్ఘాటించారు.స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో ముమ్మరంగా చేపడుతున్న 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక తణుకు బస్టాండ్ ఆవరణలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర (సాసా) - పరిశుభ్రత లక్ష్య విభాగాల అవగాహన కార్యక్రమాన్ని" వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి అవగాహన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వానికో లేదా మున్సిపల్ సిబ్బందికో మాత్రమే పరిమితమైన బాధ్యత కాదని, సమాజంలోని ప్రతి ఒక్క పౌరుని ప్రాథమిక బాధ్యత అని పునరుద్ఘాటించారు.మన ఇళ్లు ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో, సమాజంలోని వీధులు, పబ్లిక్ ప్రాంతాలను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచే అలవాటును ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే సాంక్రామిక రోగాలు దరిచేరవని, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వర్ణాంధ్ర' సాధనలో 'స్వచ్ఛ ఆంధ్ర' అతిముఖ్యమైన భాగమని, పట్టణాన్ని మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ సిబ్బందికి అందించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఏ.సుబాబు, పురపాలక సంఘ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, శానిటేషన్ సిబ్బంది, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛ వాహకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు.

# స్థానిక ఎన్నికల్లో విజయంతోనే సమగ్రాభివృద్ధి..

### జనసేన నేతలకు ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ దిశా నిర్దేశం..




**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 20 (మీ వార్త ప్రతినిధి)** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏలూరు జిల్లాల్లోని చింతలపూడి లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని అమలాపురం మరియు ఏలూరు పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేటర్, రాష్ట్ర ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికలకు జనసేన శ్రేణులను సమాయత్తం చేసే కసరత్తులో భాగంగా ఆదివారం జంగారెడ్డిగూడెంలోని శ్రీ వారి స్వాతి కన్వెన్షన్ ఏసీ ఫంక్షన్ హాలు నందు, స్థానిక సంస్థల ఎన్నికల చింతలపూడి సపోర్టింగ్ టీమ్ సభ్యులు వలవల తాతాజీ గారి ఆధ్వర్యంలో చింతలపూడి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి మేక ఈశ్వరయ్య గారి సమక్షంలో నాయకులు, కార్యకర్తలతో బొలిశెట్టి శ్రీనివాస్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమలాపురం మరియు ఏలూరు పార్లమెంట్ కో ఆర్డినేటర్, రాష్ట్ర ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ , ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్తలు, ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ శ్రీ రెడ్డి అప్పలనాయుడు , నారా శేషు , కస్తూరి సాయి తేజస్విని , ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి హాజరయ్యారు. సమావేశానికి ముందుగా భారీ బైక్ లు కార్లతో ర్యాలీ ని నిర్వహించారు. వీర మహిళలు హారతులు ఇచ్చి బొలిశెట్టి శ్రీనివాస్ గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, పార్టీ శ్రేణుల సమన్వయం, తదితర అంశాలపై ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ విస్తృతంగా చర్చించారు.. జంగారెడ్డిగూడెంలోని అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పని చేయాలని, ప్రతి నాయకుడు, కార్యకర్తలు, సమన్వయంతో పనిచేయాలని బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. కూటమి పార్టీల మధ్య ఎలాంటి సమన్వయ లోపాలకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో కలిసి పనిచేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తేనే, ఏలూరు జిల్లాలోని చింతలపూడి నియోజకవర్గం పూర్తిస్థాయిలో సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.. ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించడం ద్వారా, కూటమికి మరింత బలమైన ప్రజా మద్దతు లభించేలా కృషి చేయాలని, నేతలకు బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. అభ్యర్థుల ఎంపికలో స్థానిక పరిస్థితులు, ప్రజాదరణ, పార్టీ పట్ల నిబద్ధతతో పాటు, కూటమి పార్టీల మధ్య సమన్వయాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి నాయకులంతా కూటమి విజయాన్ని ఏకైక రాజకీయ లక్ష్యంగా చేసుకొని సమిష్టిగా ముందుకు సాగాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.. ఈ సమావేశంలో చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ చీదరాల దుర్గా పార్వతి, మధుబాబు , జెడ్పీటిసి సభ్యులు పొల్నాటి బాబ్జీ



, జిల్లా కార్యదర్శి శ్రీమతి గురుజీ ఉమామహేశ్వరీ , సీనియర్ నాయకులు కరాటం ఉమామహేశ్వర్ రావు గారు, నాలుగు మండలాల అధ్యక్షులు ఆకుల రాకేష్, పంది మహేష్, షేక్ వలీ, తోట రవి, ఏలూరు పార్లమెంట్ స్థానిక సంస్థల సపోర్టింగ్ టీమ్ సభ్యులు పాశం నాగబాబు, తిరుపతి వాసు, జె. బిపిన్ కుమార్ (జనసేన రవి), వి. వెంకటేశ్వర్ రావు (నానాజీ), అడపా నాగరాజు, సూరత్తుల రాఘవ అయ్యప్ప, చింతలపూడి నాయకులు ఉక్కుర్తి సీతారాం, వాసా రామకృష్ణ, బల్లె పండు, చింతల నాని, బాధరాల నరేష్ మరియు జంగారెడ్డిగూడెం, చింతలపూడి, లింగపాలెం, కామవరపు కోట ప్రాంతాలకు చెందిన జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు..

# మార్కాపురం అభివృద్ధిని ఓర్వలేక వైసీపీ విమర్శలు

### కూటమి ప్రభుత్వం వచ్చిన రెండున్నరేళ్లలోనే కీలక అభివృద్ధి పనులు

### వెలుగొండ ప్రాజెక్టు, ప్రత్యేక జిల్లా, హార్టికల్చర్ హబ్, మెడికల్ కాలేజీపై ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి




**మార్కాపురం : సెప్టెంబర్ 21(మీ వార్త జిల్లా ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కాపురం ప్రాంతంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని మార్కాపురం ఎమ్మెల్యే "కందుల నారాయణరెడ్డి" అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మార్కాపురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే "కందుల నారాయణరెడ్డి" మాట్లాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్లిందని, మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి అప్పటి పాలకులు ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు.

**ప్రత్యేక జిల్లా ఏర్పాటు కీలక ముందడుగు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలోనే మార్కాపురం ప్రాంతానికి ప్రత్యేక జిల్లా సాధించామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటుతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు ప్రాంతీయంగా అభివృద్ధి అవకాశాలు పెరుగుతాయని, ప్రజల తలసరి ఆదాయం పెరిగి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే అవకాశం ఉంటుందని అన్నారు.

**వెలుగొండతో రైతుల భవిష్యత్తుకు భరోసా**

వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నల్లమలసాగర్‌కు నీటిని అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని కందుల నారాయణరెడ్డి తెలిపారు. ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి సాగునీటి భద్రత పెరగడంతో పాటు ప్రజల భవిష్యత్తులో గణనీయమైన మార్పులు వస్తాయని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు ప్రాంతాన్ని ఇప్పటికే ప్రతిరోజూ వేలాది మంది సందర్శిస్తున్నారని, ఈ అభివృద్ధి వైసీపీ నాయకుల్లో ఆందోళనకు కారణమవుతోందని ఆయన వ్యాఖ్యానించారు.

**హార్టికల్చర్ హబ్‌తో రైతులకు కొత్త అవకాశాలు**

మార్కాపురం ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక రైతులకు మెరుగైన ఆదాయ అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో ఉద్యాన పంటల ద్వారా రైతుల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

**ప్రతి ఇంటికీ తాగునీటి పైప్‌లైన్**

ఇంటి ఇంటికీ పైప్‌లైన్ పథకం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి తాగునీటి సౌకర్యాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కందుల నారాయణరెడ్డి చెప్పారు. ప్రజలకు మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

**త్వరలో మెడికల్ కాలేజీ సేవలు**

మార్కాపురం ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీని ప్రభుత్వం త్వరలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురానుందని ఎమ్మెల్యే తెలిపారు. వైద్య విద్యతో పాటు స్థానిక ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారు

కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై వైసీపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని కందుల నారాయణరెడ్డి ఆరోపించారు. వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారని, అబద్ధాలను నిజాలుగా నమ్మించే పరిస్థితి లేదని అన్నారు. నిరాధార విమర్శలు కొనసాగితే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన- ఎమ్మెల్యే దేవ వరప్రసాద



**సఖినేటిపల్లి సెప్టెంబర్ 20 ( మీ వార్త విలేఖరి రవి).** సఖినేటిపల్లి లంక గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను రాజోలు ఎమ్మెల్యే శ్రీ దేవ వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులో ఉండేలా విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు ఈ వైద్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సమాజ శ్రేయస్సుకు ఆర్యవైశ్యులు అందిస్తున్న సేవలు అభినందనీయం: మంత్రి నారాయణ



**నెల్లూరు జిల్లా సిటీ సెప్టెంబర్ 20 (మీ వార్తా ప్రతినిధి )** నెల్లూరులోని 6వ డివిజన్ పప్పుల వీధి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఆయనకు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి నారాయణతో పాటు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు..రాష్ట్ర ఆర్య వైశ్య గౌరవ చైర్మన్ టీజీ వెంకటేష్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అక్షయ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొనగా, ప్రమాణ స్వీకారం చేసిన నూతన కార్యవర్గ సభ్యులను మంత్రి నారాయణ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మునగా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కోట రమేష్‌బాబు, కోశాధికారి జూా జె.వి. చలపతిరావు, మహిళా విభాగ అధ్యక్షురాలు శేషాద్రి సువర్ణకుమారి, యువజన విభాగ అధ్యక్షులు జూా వేముల హరిశంకర్‌లతో పాటు 100 మందికి పైగా సభ్యులతో ఏర్పాటైన ఈ భారీ కమిటీ సంఘ ఐక్యతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పురోగతికి జీఎస్టీ, ఇన్కమ్ టాక్స్ చెల్లించే వ్యాపారవేత్తలైన ఆర్యవైశ్యుల పాత్ర అత్యంత కీలకమని, నీతి నిజాయితీలతో వ్యాపారాలు చేస్తూ ప్రభుత్వానికి సహకరిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు నెల్లూరులో ఎస్పీ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాపారులకు పూర్తి ప్రశాంత, సురక్షిత వాతావరణం కల్పించామని స్పష్టం చేశారు. పేదల చదువులకు సాయం, కోవిడ్ సమయం నుండి నిత్య అన్నదానాల వరకు ఆర్యవైశ్యులు అందిస్తున్న సామాజిక సేవలు ప్రశంసనీయమన్నారు...ఆర్యవైశ్య సంఘం చేపట్టే అన్ని సేవా కార్యక్రమాలకు మునిసిపల్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## మార్కాపురం జిల్లా ఎస్పీగా "పంకజ్ కుమార్ మీనా"



**మార్కాపురం : సెప్టెంబర్ 21(మీ వార్త జిల్లా ప్రతినిధి)** మార్కాపురం జిల్లా నూతన ఎస్పీగా 2020 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి "పంకజ్ కుమార్ మీనా" నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ఆయన పోలీసు శాఖలో వివిధ కీలక బాధ్యతలు నిర్వహిస్తూ అనుభవాన్ని సంపాదించారు. గతంలో చింతూరు ఏఎస్పీగా మరియు ఓఎస్డీగా బాధ్యతలు నిర్వహించిన పంకజ్ కుమార్ మీనా, అక్కడ పోలీసు, భద్రతా వ్యవహారాల్లో కీలక బాధ్యతలను నిర్వర్తించారు.చింతూరు వంటి సున్నితమైన ప్రాంతంలో విధులు నిర్వహించిన అనుభవం ఆయనకు శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అక్రమ రవాణా కట్టడి తదితర అంశాల్లో ఉపయోగపడనుంది. విధి నిర్వహణలో భాగంగా ఆయా ప్రాంతాల్లో పోలీసు వ్యవస్థను సమన్వయం చేస్తూ ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించారు.
2026లో ఐపీఎస్ సర్వీసులో తదుపరి బాధ్యతలు చేపట్టిన పంకజ్ కుమార్ మీనా తాజాగా మార్కాపురం జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు. నూతన జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టంగా నిర్వహించడం, నేరాలను నియంత్రించడం, అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవడం, ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం వంటి అంశాలు ఆయన ముందున్న ప్రధాన బాధ్యతలుగా నిలవనున్నాయి. అదేవిధంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వర స్పందన, మహిళలు, బాలల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాల కట్టడి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత నూతన ఎస్పీపై ఉంది. పోలీసు, భద్రతా వ్యవహారాల్లో గత అనుభవంతో మార్కాపురం జిల్లాలో బాధ్యతలు చేపట్టనున్న పంకజ్ కుమార్ మీనా రాకపై పోలీసు వర్గాల్లో ఆసక్తి నెలకొంది. నూతన ఎస్పీ నాయకత్వంలో జిల్లా పోలీసు శాఖ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని అధికారులు, సిబ్బంది, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కూటమి గెలుపే లక్ష్యం

**స్థానిక ఎన్నికల్లో విజయంతోనే సమగ్రాభివృద్ధి**
**జనసేన నేతలకు బొలిశెట్టి శ్రీనివాస్ దిశా నిర్దేశం**

**జంగారెడ్డిగూడెం , సెప్టెంబర్ 20:- ( మీ వార్త ప్రతినిధి ):**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏలూరు జిల్లాల్లోని చింతలపూడి లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని అమలాపురం మరియు ఏలూరు పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేటర్, రాష్ట్ర ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికలకు జనసేన శ్రేణులను సమాయత్తం చేసే కసరత్తులో భాగంగా ఆదివారం పట్టణం లోని శ్రీ వారి స్వాతి కన్వెన్షన్ ఏసీ ఫంక్షన్ హాలు నందు, స్థానిక సంస్థల ఎన్నికల చింతలపూడి సపోర్టింగ్ టీమ్ సభ్యులు వలవల తాతాజీ ఆధ్వర్యంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి మేక ఈశ్వరయ్య సమక్షంలో నాయకులు, కార్యకర్తలతో బొలిశెట్టి శ్రీనివాస్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమలాపురం మరియు ఏలూరు పార్లమెంట్ కో ఆర్డినేటర్, రాష్ట్ర ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్తలు, ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నారా శేషు , కస్తూరి సాయి తేజస్విని , ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి హాజరయ్యారు. సమావేశానికి ముందుగా భారీ బైక్ లు కార్లతో ర్యాలీ ని నిర్వహించారు. వీర మహిళలు హారతులు ఇచ్చి బొలిశెట్టి శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, పార్టీ శ్రేణుల సమన్వయం, తదితర అంశాలపై ఎమ్మెల్యే విస్తృతంగా చర్చించారు.. జంగారెడ్డిగూడెంలోని అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పని చేయాలని, ప్రతి నాయకుడు, కార్యకర్తలు, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమి పార్టీల మధ్య ఎలాంటి సమన్వయ లోపాలకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో కలిసి పనిచేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తేనే, ఏలూరు జిల్లాలోని చింతలపూడి నియోజకవర్గం పూర్తిస్థాయిలో సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.. ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించడం ద్వారా, కూటమికి మరింత బలమైన ప్రజా మద్దతు లభించేలా కృషి చేయాలని, నేతలకు సూచించారు. అభ్యర్థుల ఎంపికలో స్థానిక పరిస్థితులు, ప్రజాదరణ, పార్టీ పట్ల నిబద్ధతతో పాటు , కూటమి పార్టీల మధ్య సమన్వయాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి నాయకులంతా కూటమి విజయాన్ని ఏకైక రాజకీయ లక్ష్యంగా చేసుకొని సమిష్టిగా ముందుకు




సాగాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.. ఈ సమావేశంలో చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ చీదరాల దుర్గా పార్వతి, మధుబాబు , జెడ్పీటిసి సభ్యులు పొల్నాటి బాబ్జీ , జిల్లా కార్యదర్శి శ్రీమతి గురుజీ ఉమామహేశ్వరీ , సీనియర్ నాయకులు కరాటం ఉమామహేశ్వర్ రావు , నాలుగు మండలాల అధ్యక్షులు ఆకుల రాకేష్, పంది మహేష్, షేక్ వలీ, తోట రవి, ఏలూరు పార్లమెంట్ స్థానిక సంస్థల సపోర్టింగ్ టీమ్ సభ్యులు పాశం నాగబాబు, తిరుపతి వాసు, జె. బిపిన్ కుమార్ (జనసేన రవి), వి వెంకటేశ్వర్ రావు (నానాజీ), అడపా నాగరాజు, సూరత్తుల రాఘవ అయ్యప్ప, చింతలపూడి నాయకులు ఉక్కుర్తి సీతారాం, వాసా రామకృష్ణ, బల్లె పండు, చింతల నాని, బాధరాల నరేష్ మరియు జంగారెడ్డిగూడెం, చింతలపూడి, లింగపాలెం, కామవరపు కోట ప్రాంతాలకు చెందిన జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు..

# చిట్టీ చేతులతో బాల గణపతి చవితి ఉత్సవాలు అద్భుతంగా చేసిన చిన్నారులు..

**కలిదిండి సెప్టెంబర్ 20(మీ వార్త ప్రతినిధి)**

యిప్పటి యువత అంతా స్మార్ట్ ఫోన్లు లో రిల్స్ చూస్తూ, చేస్తూ బిజీ గాని, ఈ స్మార్ట్ ఫోన్.... కాదు.... కాదు... మొబైల్ ఫోన్ లేని సమయంలో అంటే 1990, 80 కిడ్స్ కీ ఇంకా గుర్తు ఉండి ఉంటుంది. వినాయక చవితి వేడుకలు వస్తే పెద్ద వాళ్లకు పోటీగా, వాళ్ళ వినాయక చవితి మండపాల సమీపంలో ఏదో కొబ్బరి, తాటి మట్టలతో చాలా చిన్న పందిరి వేసి, చిన్న వినాయకుడిని అందులో పెట్టి, ఈ పెద్దవాళ్ళు పెట్టిన వినాయక చవితి విగ్రహం పక్కనే, ఆ చిన్న వినాయక స్వామి విగ్రహం పెట్టి, నిమజ్జనానికి వెళ్ళి, పెద్ద వాళ్ళు ఆ విగ్రహం నిమజ్జం చేస్తుంటే, ఈ చిన్ని వినాయక స్వామినీ పిల్లలు కలుపుతూ చాలా ఆనందం పడే రోజులు మళ్ళీ అంతకు వంద రేట్లు శక్తితో చెప్పాలి అంటే పెద్ద వాళ్ళతో పోటీ పడుతూ, వాళ్ళతో సమానంగా మండపం ఏర్పాటు చేసి 7 రోజులు వినాయక చవితి పూజలు జరిపించి, నేడు వందలాది మందికి అన్నదానం చేసిన కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం బాల గణపతి ఉత్సవ కమిటీ చిన్నారులను చుస్తే అనిపిస్తుంది. ఈ చిన్నారులు ఇంత చిన్న వయస్సులో ఇంత అద్భుతంగా బాల గణపతి స్వామి మందిరం ఏర్పాటు చేసి, బాల గణపతి నీ ప్రతిష్టించి, దాదాపు 15 నుంచి 20 రోజులుగా స్మార్ట్ ఫోన్ ను అందరు పక్కనపెట్టి వినాయక చవితి పందిరి మీకెందుకురా, మీ వల్ల అవ్వదురా, మీకు చందాలు ఎందుకు యివ్వాలిరా అంటూ ఎంతమంది ఎన్ని మాటలు అన్నగాని ఆ మహా దేవుని, జగన్మాత పార్వతి దేవి సంతానం అయిన బాల గణపతినీ మనస్సులో నింపుకుని భక్తితో చేసిన ప్రయత్నం చాలా సక్సెస్ అయ్యింది. బోలా శంకరుని తనయుడు అయిన ఆ బొజ్జ గణపయ్య, ఈ చిన్నారుల పట్టుదలకు మెచ్చి, 7 రోజులు నిర్విఘ్నంగా బాల గణపతి మందిరంలో పూజలు జరగడమే కాకుండా, ఆదివారం ఆ అన్నపూర్ణ సుతుని అనుగ్రహం తో వందలాది మందికి బాల గణపతి మందిరం వద్ద అన్న సమారాధన జరిగింది. అంతేకాదు ఆ అది దంపుతుల తనయుడు నిమజ్జం ఏర్పాట్లకీ ఈ చిన్నారులు అన్ని రకాల అనుమతులు పొంది డీజే వాహనం సైతం ఏర్పాటు చేసుకున్నారు. కమిటీ సభ్యులుగా బాల గణపతి టి షర్ట్ లు ధరించిన ఆ చిన్నారులు ఆదివారం అన్న సమారాధన, ఊరేగింపు కార్యక్రమాలను ఒకే సారి పూర్తి చేసిన, తమను విమర్శలు చేసిన వారిని నోరు వెల్లబెట్టేలా చేశారు అనడం కంటే ఆ విఘ్నరాజు వినాయక స్వామి వారికీ వచ్చిన సర్వ విఘ్నాలు తొలగించి ముందుండి నడిపించాడు అనడం యదార్థం. నేటి పిల్లలు అందరికి ఆదర్శం ఈ బాల గణేషులు, ప్రతి సంవత్సరం వీరు యిలాగే ఆ బాల గణపతి ఆశీస్సులు అందుకుని మరిన్ని వినాయక చవితి వేడుకలు అద్భుతంగా చేసి, స్మార్ట్ ఫోన్ ప్రపంచంలో బ్రతుకుతున్న వారిని సనాతన ధర్మం వైపు నడుపుతారు అని మనస్ఫూర్తిగా కోరుకుంటూ........ జై గణేష్ మహారాజ్ కీ జై ప్రత్యేక కథనం :- సీనియర్ జర్నలిస్ట్ ఒ పొలిటికల్ ఎనలిస్ట్ శివప్రసాద్ వక్కపాటి







# ఉద్యోగులకు డీఏలు ప్రకటించి, పీఆర్‌సీ అమలు చేయాలి

## : ఎస్సీ, ఎస్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకటరావు డిమాండ్లు

**ఖానాపూర్** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం చేస్తోందని, వెంటనే డీఏలు ప్రకటించి నూతన పీఆర్సీని అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకటరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఖానాపూర్‌లో ఆయన మాట్లాడారు. నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరిగిపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ధరల సూచీ ప్రకారం చెల్లించాల్సిన కరువు భత్యం (డీఏ) బకాయిలు ఏకంగా ఆరు పెండింగ్‌లో ఉండటం అన్యాయమ న్నారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే రాష్ట్రంలో పీఆర్సీ నివేదికను తెప్పించు కోవడానికి ప్రభుత్వం కాలయాపన చేస్తుండడంతో ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశా ల్లోనే పీఆర్సీ డీఏలను ప్రకటించాలని స్పష్టం చేశారు.వీటితో పాటు, ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు దాచుకున్న



సొమ్ముకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల న్యాయమైన రాజ్యాంగబద్ధ హక్కులను పరిష్కరించని పక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ ఏకమై పోరాటాలు, ధర్నాలు తీవ్రతరం చేస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు భూక్యా రాజేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, కోశాధికారి రవినాయక్ సంఘ ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# మాతృదేశంపై మానవీయ వెలుగులు

నా మేధో వ్యాసంగాలలో నేను చాలావరకు ఒంటరిగానే కృషి చేస్తాను. పూర్వ విద్యార్థుల సంఘాలకు దూరంగా ఉంటాను. వాట్సాప్ గ్రూపులలో చేరడం నాకు ఇష్టం లేదు. ప్రముఖ హాస్యనటుడు గ్రూచో మార్క్స్ ఆలోచనా విధానమే నాది కూడా. 'నన్ను సభ్యుడిగా చేర్చుకోవడానికి ఏ క్లబ్ అయితే సిద్ధంగా ఉంటుందో అలాంటి క్లబ్‌లో నేను ఎప్పటికీ చేరను' అని గ్రూచో అన్నాడు. ఢిల్లీలో ఉన్నప్పుడు (1980ల్లో) కొన్ని సంవత్సరాల పాటు పీపుల్స్ యూనియన్ ఫర్ డెమొక్రాటిక్ రైట్స్ (పీయూడీఆర్)కు సన్నిహితంగా మెలిగేవాణ్ణి. ప్రతి శనివారం త్రివేణి కళా సంఘంలో జరిగే పీయూడీఆర్ సమావేశాలకు హాజరవుతుండేవాణ్ణి. పరిశోధక విద్యార్థిగా నాకు లభించే ఉపకార వేతనం నుంచి ఒక స్వల్ప మొత్తాన్ని ఆ హక్కుల సంఘానికి ఇస్తుండేవాణ్ణి. ఒక సందర్భంలో పీయూడీఆర్ ఏర్పాటు చేసిన నిజనిర్ధారణ సంఘంలో సభ్యుడిగా కూడా ఉన్నాను. ఆ హక్కుల సంఘంలో నేను ఎన్నడూ కీలక కార్యకర్తగా లేను. సహ ప్రయాణికుడిని, సానుభూతిపరుడిని మాత్రమే. పౌరహక్కుల పరిరక్షణలోను, ప్రజాస్వామిక చైతన్యాన్ని పెంపొందించడంలోనూ పీయూడీఆర్ కృషి పట్ల నాకు అపార గౌరవాభిమానాలు ఉన్నాయి. 1990ల్లో నేను ఢిల్లీ నుంచి బెంగళూరుకు మారాను. దీంతో ఆ హక్కుల సంఘంతో నా సన్నిహిత సంబంధం తెగిపోయింది. ఇటీవల ప్రచురితమైన అంకితా పాండే పుస్తకం 'దీవఘశీఏఱఅస్త్ర ాశ్రీశ్రీఱవం: జఱజఱశ్రీ ాఱఎవతీఱవం ాషఱజఱంఎ ఱఅ ×అఱఖ' చదివినప్పుడు పీయూడీఆర్‌తో నా సంబంధాలు జ్ఞాపకమొచ్చాయి. 'ఖశ్రీశ్రీఎ ఖషఱజఱంఎ'కు ఉదాహరణగా పౌర హక్కుల సంఘాలను ఆమె పేర్కొన్నారు. 'ప్రత్యక్ష, వ్యక్తిగత లేదా భౌతిక ప్రయోజన సంబంధం లేనివారు ఒక అణగారిన వర్గానికి మద్దతుగా చేపట్టే సామూహిక చర్య'గా 'అల్లే యాక్టివిజం'ను ఆమె నిర్వచించారు. భారతదేశ పౌరహక్కుల ఉద్యమాల్లో రెండు విస్తృత ధోరణులు ఉన్నాయని అంకితా పాండే వివరించారు. ఒకటి-- రాజ్యాంగంలో క్రోడీకరించిన పౌరుల హక్కుల రక్షణ కాగా, మరొకటి ప్రజల విస్తృత సామాజిక, ఆర్థిక హక్కుల సాధన.

1970ల్లో కలకత్తా కేంద్రంగా పనిచేసిన అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రాటిక్ రైట్స్ (ఏపీడీఆర్) స్వతంత్ర భారతదేశంలో ప్రప్రథమ పౌర హక్కుల సంఘం. నక్సలైట్ ఉద్యమంతో సంబంధమున్న జైలు ఖైదీలపట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ తొలి పౌరహక్కుల సంఘం విశేష కృషి చేసింది.

కాలక్రమానుసారంగా ఏపీడీఆర్ మొట్టమొదటి హక్కుల సంఘం అయినప్పటికీ విస్తృత కృషి చేసిన హక్కుల సంఘం మాత్రం పీయూడీఆర్ అని చెప్పవచ్చు. పలు దశాబ్దాల పాటు చేసిన కృషిలో దాదాపు 300 నివేదికలను ఈ సంఘం ప్రచురించింది. విచారణలో ఉన్న ఖైదీలపై పోలీసుల క్రౌర్యం, ఎన్‌కౌంటర్ మరణాలు, అసంఘటితరంగ కార్మికుల దుస్థితి, అడవులపై ఆదివాసీల హక్కులకు ఎసరు పెట్టిన చట్టాలు, మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, దళితులపై దురాగతాలు, మతపరమైన మైనారిటీలపై వివక్ష మొదలైన అంశాలపై ఏపీడీఆర్ నివేదికలు పథ నిర్దేశకమైనవి. ఆ నివేదికల్లో అనేకం ఇప్పుడు ఏపీడీఆర్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేసిన పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పీయూసీఎల్) మరో ప్రముఖ హక్కుల సంఘం. న్యాయకోవిదుడు జస్టిస్ వీఎం తార్కుండే సారథ్యంలో ఇది పలు రాష్ట్రాల్లో పనిచేసింది. ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబర్టీస్ కమిటీ, హ్యూమన్ రైట్స్ ఫోరమ్ ఉభయ తెలుగు రాష్ట్రాలలో క్రియాశీలకంగా ఉన్నాయి. మహారాష్ట్రలో క్రియాశీలకంగా ఉన్న కమిటీ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రాటిక్ రైట్స్ వ్యవస్థాపకులలో అస్ఘర్ అలీ ఇంజినీర్ ఒకరు.

అంకితా పాండే పుస్తకంలోని ఒక అధ్యాయం భారతదేశంలోని పౌరహక్కుల సంఘాల ప్రధాన కార్యాచరణ రూపమైన 'నిజనిర్ధారణ నివేదికల (ఫ్యాక్ట్--ఫైండింగ్ రిపోర్ట్స్)పై దృష్టి సారించింది. హింసను ప్రేరేపించడంలోనూ, తద్వారా పౌరుల భద్రత, రక్షణ, ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘించడంలోనూ ప్రభుత్వాధికారుల నేరపూరిత బాధ్యతను నిరూపించడానికి ఈ నివేదికలు ప్రయత్నిస్తాయి. ఈ నివేదికలు మూడు ముఖ్యమైన విధులు నిర్వర్తించాయని అంకితా పాండే వివరించారు. మొదటిది-- ప్రజల జ్ఞాపకాలను చట్టపరంగా ఉపయోగపడే ఆధారాలుగా మార్చాయి. నిజ నిర్ధారణ సంఘాలు ప్రజల వాంగ్మూలాలను క్రమబద్ధీకరించి, ధ్రువీకరించి ఒక నివేదిక రూపంలో భద్రపరిచాయి. తద్వారా వాటిని న్యాయస్థానాలు అంగీకరించేలా చేశాయి; రెండోది-- సంఘటనల పూర్వాపరాల చరిత్రను సవివరంగా నమోదు చేయడం; మూడోది-- పోలీసు రికార్డులు, పరిపాలనా పరమైన పత్రాలు, నివేదికలలోని లోపాలను గుర్తించడం, పరస్పర విరుద్ధ విషయాలను ఎత్తిచూపడం, తద్వారా వాస్తవాలను తారుమారు చేసిన రికార్డులను బయటపెట్టడం. అధికారిక కథనాలను నిరాకరించి, వాటిలోని అసంగతాలు, పరస్పర వైరుధ్యాలను బహిర్గతం చేసి, తద్వారా ప్రజల, పత్రికల దృష్టిలో వాటి విశ్వసనీయతను ప్రభావదాయకంగా ప్రశ్నించడమే ఈ 'నిజ నిర్ధారణ' నివేదికల లక్ష్యం. ప్రభుత్వం పాల్పడిన తప్పుడు పనులపై అవి వెలుగులు ప్రసరించాయి. ప్రభుత్వాధికారుల పక్షపాతాలు, పాక్షికాభిప్రాయాలను అవి బాహాటపరిచాయి.

ఈ పౌరహక్కుల సంఘాల కార్యకర్తలు అందరూ స్వచ్ఛంద సేవకులే. రాజ్యాంగ స్ఫూర్తితో సముదాత్త ఆశయాల సాధనకు అంకితమై సమాజ శ్రేయస్సుకు నిస్వార్థంగా శ్రమిస్తున్న ఉదాత్త వ్యక్తులు. విదేశీ, కార్పొరేట్ నిధులు ఏ విధంగానూ తీసుకోరు. సమాజ దురభిప్రాయాలు, ప్రభుత్వాల వ్యతిరేకత నెదుర్కొంటూ అవిరామంగా, అవిశ్రాంతంగా పనిచేస్తున్న నిజమైన ప్రజా సేవకులు. బాహ్య ఒత్తిళ్లతో పాటు ఒక అంతర్గత సవాల్‌ను కూడా వారు ఎదుర్కొన్నారు: రాజ్యం పట్ల విమర్శనాత్మక వైఖరిని పాటిస్తూ అదే సమయంలో రాజకీయ పక్షాల ప్రభావం లేకుండా స్వతంత్రంగా వ్యవహరించడం. దీనితో పాటు జెండర్ న్యాయానికి సంబంధించిన ప్రశ్న కూడా వారిని వెంటాడింది. పీయూడీఆర్, ఏపీసీఎల్‌సీ ప్రముఖ కార్యకర్తల్లో పలువురు మహిళలు ఉన్నారు. పౌరులకు వ్యతిరేకంగా రాజ్య వ్యవస్థ పాల్పడుతున్న హింసాత్మక కార్యకలాపాలపైనే హక్కుల సంఘాలు తమ దృష్టిని కేంద్రీకరించాలని వారి పురుష సహచరుల వాదన.. మహిళా కార్యకర్తలు వారితో ఏకీభవించడం లేదు. కుటుంబ జీవిత పరిధిలో చోటు చేసుకుంటున్న హింస గురించి కూడా హక్కుల సంఘాలు పట్టించుకోవాలనేది మహిళా ఉద్యమకారుల వాదన. ప్రజాస్వామిక హక్కుల విస్తృత చట్రంలో ఒక ప్రధాన భాగంగా మహిళా హక్కులను అంతిమంగా హక్కుల సంఘాలు అంగీకరించాయి. పౌరహక్కుల ఉద్యమంలో పనిచేస్తున్న వారిలో విద్యావేత్తలు, పాత్రికేయులు, న్యాయవాదులు ప్రధానంగా ఉన్నారని అంకితా పాండే పేర్కొన్నారు. వేతన జీవులు అయిన ఈ మధ్యతరగతి విద్యావంతులు తమ మాతృదేశాన్ని మరింత న్యాయమైన, మానవీయ సమాజంగా రూపొందించేందుకు అంకితమైన ఆదర్శవాదులు. భారత రాజ్య వ్యవస్థ అభియోగాల మేరకు సుదీర్ఘకాలం జైలు నిర్బంధంలో ఉన్న న్యాయవాది, హక్కుల కార్యకర్త సుధా భరద్వాజ్ అభిప్రాయాన్ని పాండే తన పుస్తకంలో ఉటంకించారు: 'నేను జైలులో మూడు సంవత్సరాలు గడిపాను. నా జైలు జీవితం చాలా బాధాకరంగా ఉన్నదనడంలో సందేహమేమీ లేదు. అయితే నాకంటే దురదృష్టవంతులు చాలామంది ఉన్నారు. వారి దుస్థితికి రోదించాను. నా హృదయం ద్రవించింది. మీరు అటువంటి దుష్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు మీ గురించి మీరు బాధపడడం కష్టం. బాధల్లో ఉన్న ఇతరులకు మీరు సహాయం చేయాల్సి ఉంటుంది.' కీర్తిశేషుడు సీవీ సుబ్బారావు (1953--94)దీ ఇటువంటి మానవీయ స్వభావమే. పీయూడీఆర్ కార్యకలాపాల్లో ఆయన చాలా సంవత్సరాల పాటు కీలకపాత్ర వహించారు. 1984లో సిక్కుల ఊచకోతపై పీయూడీఆర్ నివేదిక 'హు ఆర్ ది గిల్టీ'తో అంకిత పుస్తకం ప్రారంభమైనా సుబ్బారావు గురించి ఆమె ప్రస్తావించలేదు. ఆ నివేదిక ప్రధాన రచయిత సుబ్బారావే. అంకితా పాండే కథనంలో సుబ్బారావు ప్రస్తావన లేకపోవడాన్ని ఆమె తప్పుగా భావించలేము. ఎందుకంటే ఇతరుల కోసం తాను చేసిన పనిని ఆయన ఎప్పుడూ ఏ విధంగానూ చెప్పుకునేవారు కాదు. పీయూడీఆర్ కృషిలో తన ప్రమేయం గురించిన ప్రస్తావన రావడాన్ని ఆయన నిరాకరించేవారు. సుబ్బారావును ప్రత్యక్షంగా కలిసి, గమనిస్తేనే ఆయన ఎటువంటి ఉదాత్తుడో అర్థమవుతుంది. భారత ప్రజాస్వామ్యానికి ఆయన నిశ్చయంగా ఒక నిజమైన హీరో.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.

# దళితవాడల్లో విశ్వ హిందూ పరిషత్ సామాజిక సమరసతా కార్యక్రమాలకు అనూహ్య స్పందన

ప్రారంభ ఆటుపోట్లను అధిగమించి విస్తరిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు



**కృష్ణా జిల్లా, సెప్టెంబర్ 20(మీ వార్త ప్రతినిధి)** హిందూ సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఆత్మీయత, సామాజిక సమరసతను బలోపేతం చేయడంతో పాటు దైవభక్తి--దేశభక్తి భావాలను ప్రజల్లో పెంపొందించాలనే లక్ష్యంతో విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా చేపట్టిన దళితవాడల సామాజిక సమరసతా అవుట్‌రీచ్ కార్యక్రమాలకు అనూహ్య స్పందన లభిస్తోంది. కృష్ణా జిల్లాలోని దళితవాడలను క్రమంగా సందర్శిస్తూ అక్కడి ఆలయాల్లో రుద్రార్చన, సిందూర--కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించడం, స్థానిక భక్తులతో కలిసి పూజల్లో పాల్గొనడం, వందేమాతరం సామూహికంగా ఆలపించడం, దేశభక్తి--దైవభక్తి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కార్యక్రమంలో భాగంగా కొనసాగుతోంది.

**ప్రారంభంలో ఎదురైన ఆటుపోట్లు**

కార్యక్రమం ప్రారంభ దశలో కొన్ని దళితవాడల్లో ఆశించిన స్థాయిలో ప్రజల భాగస్వామ్యం కనిపించలేదని విశ్వ హిందూ పరిషత్ నాయకులు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులు, అపోహలు, ఇతర మత సంస్థల ప్రభావం వంటి కారణాలతో ప్రారంభ స్పందన పరిమితంగా ఉందన్నారు.అయితే ఈ పరిస్థితిని చూసి కార్యక్రమాన్ని నిలిపివేయకుండా విశ్వ హిందూ పరిషత్ నాయకులు, ప్రముఖ బాధ్యులు మరింత పట్టుదలతో ముందుకు సాగారు. ప్రతి దళితవాడలోని ప్రముఖులు, ఆలయ నిర్వాహకులు, మహిళలు, యువతతో వ్యక్తిగతంగా సంపర్కం చేస్తూ కార్యక్రమాల ఉద్దేశాన్ని వివరించారు.

**నిరంతర సంపర్కంతో పెరుగుతున్న స్పందన**

నిరంతర సంపర్కం, ఆత్మీయ సంబంధాల ఫలితంగా ప్రస్తుతం అనేక దళితవాడల్లో కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని నాయకులు తెలిపారు.మహిళలు, కుటుంబాలు, యువత స్వచ్ఛందంగా కార్యక్రమాల్లో పాల్గొంటుండటం తమకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోందన్నారు. కుల, వర్గ భేదాలకు అతీతంగా అందరూ కలిసి పూజల్లో పాల్గొనడం ద్వారా పరస్పర ఆత్మీయత, సోదరభావం పెరుగుతోందని తెలిపారు.

**సుమారు 100 దళితవాడలతో సంపర్కం**

విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా కార్యాలయ కార్యదర్శి శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, జిల్లాలోని దళితవాడలతో విస్తృత స్థాయిలో సంపర్క కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు.

"ఇప్పటివరకు సుమారు లిలి100 దళితవాడలను సంప్రదించాం. ప్రతి దళితవాడలోని ముఖ్య వ్యక్తులు, ఆలయ నిర్వాహకులు, భక్తులతో వ్యక్తిగతంగా మాట్లాడుతున్నాం. వారి సహకారంతో రుద్రార్చన, సిందూర--కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. వచ్చే సంవత్సరం మధ్య నాటికి ఈ కార్యక్రమాలను సుమారు 100 దళితవాడల్లో నిర్వహించాలన్నది మా లక్ష్యం" అని శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం తెలిపారు.

ప్రతి దళితవాడలోని ముఖ్య వ్యక్తులతో నిరంతరం సంపర్కం కొనసాగించేందుకు జిల్లా కార్యాలయ స్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమాల నిర్వహణతో పాటు స్థానిక ఆలయాల అవసరాలు, భక్తుల అభిప్రాయాలను తెలుసుకుంటూ వారితో ఆత్మీయ సంబంధాలను కొనసాగిస్తున్నామని చెప్పారు.

**రుద్రార్చన--సిందూర కుంకుమార్చనకు విశేష స్పందన**

దళితవాడల్లో నిర్వహిస్తున్న రుద్రార్చన, సిందూర--కుంకుమార్చన కార్యక్రమాల్లో మహిళలు, కుటుంబాలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

ఆలయాలను కేవలం పూజా స్థలాలుగా కాకుండా సామాజిక ఐక్యత, ఆత్మీయతకు కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నదే ఈ కార్యక్రమాల ఉద్దేశమని విశ్వ హిందూ పరిషత్ నాయకులు తెలిపారు.

**వందేమాతరం ద్వారా దేశభక్తి--దైవభక్తి సందేశం**

పూజా కార్యక్రమాలతో పాటు వందేమాతరం సామూహికంగా ఆలపించడం, దేశభక్తి--దైవభక్తి భావాలను ప్రజల్లో పెంపొందించడం కార్యక్రమాల్లో ప్రధానంగా ఉంటోంది.

"దేవుడిపై భక్తి -- దేశంపై భక్తి" అనే సందేశంతో సమాజంలో ఐక్యత, సేవాభావం, పరస్పర గౌరవం పెంపొందించడమే లక్ష్యమని నాయకులు తెలిపారు.

**స్వచ్ఛంద ధార్మిక పునఃఅనుసంధానానికి సహకారం**

గతంలో వివిధ కారణాల వల్ల తమ పూర్వీకుల ధార్మిక సంప్రదాయాలకు దూరమైన కుటుంబాలు ఉంటే, వారు స్వచ్ఛందంగా తమ మూల ధార్మిక సంప్రదాయాలతో తిరిగి అనుసంధానమయ్యేందుకు అవసరమైన సామాజిక, ఆధ్యాత్మిక సహకారం అందించడానికి విశ్వ హిందూ పరిషత్ సిద్ధంగా ఉందని నాయకులు తెలిపారు. ఇటువంటి పునఃఅనుసంధానం పూర్తిగా స్వచ్ఛందంగా, ఎటువంటి బలవంతం లేదా ఒత్తిడి లేకుండా, వ్యక్తిగత గౌరవం మరియు చట్టబద్ధతకు లోబడి జరగాలని వారు స్పష్టం చేశారు.

**ప్రారంభ ఆటుపోట్ల నుంచి అనూహ్య స్పందన వరకు**

ప్రారంభంలో ఎదురైన పరిమిత స్పందనను అధిగమించి ప్రస్తుతం దళితవాడల్లో లభిస్తున్న అనూహ్య స్పందన తమకు ఎంతో ఆనందాన్ని, మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోందని విశ్వ హిందూ పరిషత్ నాయకులు తెలిపారు.కృష్ణా జిల్లా వ్యాప్తంగా దళితవాడల్లో సామాజిక సమరసత, ఆధ్యాత్మిక చైతన్యం, దేశభక్తి, దైవభక్తి భావాలను మరింత బలోపేతం చేస్తూ ఈ అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో కొనసాగిస్తామని వారు వెల్లడించారు."సమాజంలోని ప్రతి వర్గం ఆత్మీయంగా కలిసినప్పుడే సమరస సమాజ నిర్మాణం సాధ్యం" అనే సంకల్పంతో దళితవాడలతో సంపర్కాన్ని మరింత విస్తృతం చేస్తామని విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా నాయకత్వం తెలిపింది.

# ఉద్యోగం నుంచి మాత్రమే విశ్రాంతి.. స్నేహానికి మాత్రం కాదు

## కాలం మారినా.. సింగరేణి స్నేహబంధం చెదరలేదు

## నాటి జ్ఞాపకాలతో మరోసారి ఒక్కటైన విశ్రాంత ఉద్యోగులు



**మంచిర్యాల :** ఒకే గనిలో పనిచేసిన రోజులు.. ఒకే సంస్థలో కలిసి చెమటోడ్చిన అనుభవాలు.. కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలిచిన స్నేహబంధాలు.. ఉద్యోగ విరమణతో విధులకు దూరమైనా ఆ అనుబంధాలు మాత్రం దూరం కాలేదు. కాలం గడిచినా, వయసు పెరిగినా నాటి స్నేహితుల మధ్య ఆత్మీయత అలాగే కొనసాగుతోంది. దీనికి నిదర్శనంగా పాత మంచిర్యాలకు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఆదివారం మరోసారి ఒకచోట చేరి నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసు కుంటూ ఆత్మీయంగా గడిపారు. సింగరేణి సంస్థలో సుదీర్ఘకాలం సేవలందించి విశ్రాంత ఉద్యోగులుగా కొనసాగుతున్న పాత మంచిర్యాలకు చెందిన పలువురు మాజీ ఉద్యోగులు ఆదివారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, ఎన్నో ఏళ్ల క్రితం కలిసి పనిచేసిన రోజుల్ని గుర్తుచేసుకున్నారు. ఉద్యోగ జీవితంలో ఎదురైన అనుభవాలు, సహచరులతో కలిసి గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ నెల 9న మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నస్పూర్ "సింగరేణి గార్డెన్స్ " లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా విశ్రాంత ఉద్యోగులందరినీ ఘనంగా సన్మానించిన విషయం తెలిసిందే. ప్రతి విశ్రాంత ఉద్యోగికి శాలువా కప్పి సత్కరించడంతో పాటు, భార్యాభర్తల ఫొటోతో కూడిన మెమెంటోను అందజేసి ఆత్మీయంగా గౌరవించారు. ఈ కార్యక్రమంలో పాత మంచిర్యాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు కూడా పాల్గొని ఎంతో ఆనందించారు. అదే ఆత్మీయతను కొనసాగిస్తూ ఆదివారం పాత మంచిర్యాలలో మరోసారి సమావేశమైన విశ్రాంత ఉద్యోగులు, ఆత్మీయ సమ్మేళనంలో అందుకున్న మెమెంటోలను తమతో తీసుకొచ్చారు. ఒక్కొక్కరిని పేరుపేరునా పిలిచి శాలువాలతో సత్కరించి, మెమెంటోలను అందిస్తూ మరోసారి ఆత్మీయంగా గౌరవించుకున్నారు. దీంతో కార్యక్రమ ప్రాంగణం అంతా ఆత్మీయ పలకరింపులు, నవ్వులు, నాటి జ్ఞాపకాలతో సందడిగా మారింది. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉద్యోగులు తమ సింగరేణి ఉద్యోగ జీవితంలోని మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. అప్పట్లో కలిసి పనిచేసిన సహచరులు, విధుల్లో ఎదురైన అనుభవాలు, కష్టసుఖాల్లో ఒకరికొకరు అందించిన సహకారాన్ని గుర్తుచేసుకున్నారు. ఎన్నో సంవత్సరాలు గడిచినా తమ మధ్య ఉన్న స్నేహబంధం ఏమాత్రం తగ్గలేదని, ఇలాంటి ఆత్మీయ సమావేశాలు తమకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. "ఉద్యోగం నుంచి మాత్రమే విశ్రాంతి.. స్నేహానికి మాత్రం కాదు" అన్నట్టుగా సాగిన ఈ ఆత్మీయ కలయిక అందరి హృదయాలను తాకింది. వయసును మరిచి నాటి సహచరులంతా ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి గడపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మెమెంటోల రూపంలో అందుకున్న గుర్తులను మరోసారి పరస్పరం సన్మానించుకోవడం ద్వారా తమ మధ్య ఉన్న అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.

**జన్నారం :** జన్నారం మండల కేంద్రం లోని జ్యోతి గార్డెన్‌లో ఆదివారం రోజున ఇటీవల రాష్ట్ర,జిల్లా, మండల స్థాయి అవార్డులు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులను ఎస్ సి టి చైర్మన్ రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత శాలువా, మెమెంటో తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు.తరగతి గదిలో ఉపాధ్యాయుడు చెప్పే ప్రతి మాట, చేసే ప్రతి పని విద్యార్థి జీవితంపై ప్రభావం చూపుతుందని తెలిపారు.విద్యార్థుల భవితకు, దేశ భవిష్యత్తుకు గురువే మార్గదర్శి అని కొనియాడారు. అటువంటి గురువులను సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సన్మాన గ్రహీతలు మేజర్ ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలంగాణ యూనివర్సిటీ డాక్టర్ బోర్లకుంట రాజయ్య నేత,జిల్లా స్థాయి ఉత్తమ పాఠశాల చింతగూడ కు చెందిన కామెర శంకర్, ఉత్తమ ఉపాధ్యాయులు బాదావత్ ప్రకాష్ నాయక్ ,దుర్గం భూమన్న జాడి రాజలింగం లతో పాటు నేతకాని కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రాజేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి బోర్లకుంట ప్రభుదాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి రాజన్న, జిల్లా అధ్యక్షులు రామటంకి శ్రీనివాస్, మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకటయ్య ,నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్ సీనియర్ నాయకులు జనుగురి మల్లయ్య, దుర్గం నందయ్య అల్లూరి వినోద్ దుర్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 108 రకాల స్వీట్లు, 108 ప్రసాదాలతో గణనాథుడికి ఘన నైవేద్యం

**మంచిర్యాల,** మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ సృష్టి ఎంక్లేవ్ అపార్ట్‌మెం ట్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వివిధ రకాల ముగ్గులతో ఆలయ ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. అనంతరం 108 రకాల స్వీట్లు, 108 రకాల ప్రసాదాలతో స్వామివారికి నైవేద్యాలు సమర్పించి అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ కాలనీవాసులు భక్తిశ్రద్ధల తో గణనాథుడిని పూజించి, ప్రత్యేక నైవేద్యాలను సమర్పించారు. కార్యక్రమంలో పేరం రాజయ్య--జోత్స్న దంపతులు, న్యాయవాది అలేఖ్య నటేశ్వర్, ఎథిక్ అకాడమీ యాజమాన్యం, పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యం, శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, సతీష్‌రావు, చౌదరి, రాజగోపాల్‌తో పాటు మహిళలు, చిన్నారులు, కాలనీవా సులు తదితరులు పాల్గొన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సామూహికంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను కాలనీవాసులు అభినందించారు.

## వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్ లైన్ క్లాసులు ఐటీ, విద్యా సంస్థలకు పోలీసుల సూచనలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాల అంచనాలు, గణేశ్ నిమజ్జనం నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక ట్రాఫిక్ అడ్వైజరీ ఇచ్చారు. ఈనెల 25వ తేదీ వరకు వాతావరణ పరిస్థితులు, నిమజ్జన ఊరేగింపుల కారణంగా రోడ్లపై ట్రాఫిక్ ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఐటీ కంపెనీలు, సంస్థలు, విద్యా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబరాబాద్ పరిధిలోని కంపెనీలు, సంస్థలు తమ ఉద్యోగులకు వీలైనంత వరకు మధ్యాహ్నం 2 గంటల తర్వాత దశలవారీగా ఎర్లీ లాగౌట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. అలాగే శుక్రవారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పించాలని కోరారు.భారీ వర్షాలు, వినాయక నిమజ్జన ఊరేగింపుల సమయంలో రోడ్లపై ప్రయాణం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు మెయిన్ రోడ్లపై ట్రాఫిక్ ఒత్తిడిని కంట్రోల్ చేసేందుకు ఈ సూచనలు చేసినట్లు పోలీసులు తెలిపారు. సైబరాబాద్ పరిధిలోని స్కూళ్లు, కాలేజీలు, ఇతర విద్యా సంస్థలు కూడా పరిస్థితులకు అనుగుణంగా ఆన్‌లైన్, వర్చువల్ తరగతులు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. విద్యార్థులు, చిన్నారులు ప్రతికూల వాతావరణంలో ప్రయాణించాల్సిన అవసరం లేకుండా చూడటంతో పాటు అత్యవసర సేవలకు రహదారులపై సాఫీగా రాకపోకలు సాగేందుకు సహకరించాలని సైబరాబాద్ పోలీసులు కోరారు.వాతావరణ పరిస్థితులు, గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను

## కేసీఆర్‌కు రెవెన్యూ నోటీసులు

**హైదరాబాద్ :** కేసీఆర్ ఫామ్‌హౌస్ కేంద్రంగా ఉన్న ఎర్రవల్లి భూముల వివాదంలో విచారణ ప్రారంభమయింది. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించడంతో రెవెన్యూ యంత్రాంగం వేగంగా రంగంలోకి దిగింది. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో వివాదంలో ఉన్న సుమారు 385 ఎకరాల భూమిలో ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూములు ఎంతమేర కలిసి ఉన్నాయో 30 రోజుల్లోగా తేల్చాలని అసెంబ్లీ వేదికగా సీఎం ఆదేశించిందున , గురువారం సిద్దిపేట జిల్లా మార్కూక్ తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు ప్రత్యేకంగా సమావేశమై సంబంధిత రెవెన్యూ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారుఈ క్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ మార్కూక్ తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్లు, రెవెన్యూ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిధిలోని సర్వే నంబర్లు, పాత పహాణీలు, భూముల రిజిస్ట్రేషన్ దస్తావేజులు, ప్రభుత్వ సీలింగ్ లేదా అసైన్డ్ భూముల రికార్డులను అధికారులు సమగ్రంగా బేరీజు వేశారు. వివాదాస్పద భూములపై క్షేత్రస్థాయిలో డిజిటల్ సర్వే చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను రెవెన్యూ బృందాలు యుద్ధప్రాతిపదికన సిద్ధం చేస్తున్నాయి.రికార్డుల ప్రాథమిక పరిశీలన పూర్తయిన వెంటనే, సర్వే